




epaper. aksharakalam. com




# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com








సంపుటి : 17 సంచిక : 185 | 13-08-2025 బుధవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00




## మంత్రి పదవిపై మరోమారు రాజగోపాల్ కస్సుబుస్సు

- ఇద్దరం అన్నదమ్ములం సమర్థులమే అని వ్యాఖ్య
- ఖమ్మంకు లేని నిబంధన నల్లగొండకే ఎందుకో

మంత్రి పదవి విషయంలో తనకుకావాలనే అన్యాయం చేయడంపై మరోమారు కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పార్టీనేతల తీరుపై విమర్శలు గుప్పించారు. కేబినేట్‌లో ఇద్దరు అన్నదమ్ములకు పదవులు ఇవ్వడం సాధ్యం కాదని చెబుతున్నవారు, పార్టీలో ఇద్దరు ఉన్నారని ముందు తెలియదా అని కూడా ప్రశ్నించారు. మంత్రి పదవి విషయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు.

వార్త 2లో

## కుక్కలను పూర్తిగా నిర్మూలించడం సరికాదు

దిల్లీ, ఎన్సీఆర్‌లలో వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భిన్నంగా స్పందించారు. రోజు రోజుకు మనం సైన్స్, మానవత్వం లేని ప్రాచీన యుగంలోకి వెళ్లిపోతున్నట్లుగా ఉందన్నారు. మూగజీవాలైన కుక్కలు సమాజంలో పెద్ద సమస్య కాదని.. వాటిని పూర్తిగా నిర్మూలించడం సరైన చర్య కాదని అన్నారు.

- వాటికి షెల్టర్లు ఏర్పాటుచేసి, స్టెరైజేషన్ చేయాలి
- కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ అభిప్రాయం
- సుప్రీం ఆదేశాలు పునః పరిశీలించాలన్న అడవి శేష్



వార్త 2లో





వార్త 2లో


## బండి సంజయ్‌కు కెటిఆర్ లీగల్ నోటీస్ జారీ

నిరాధార ఆరోపణలతో ప్రతిష్టకు భంగం

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కల్వకుంట్ల తారక రామా రావు మంగళవారం లీగల్ నోటీసులు పంపిం చారు. ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని, నిరాధారమైనవని, అవి తన ప్రతిష్టను దిగజార్చే ఉద్దేశంతో చేసినవని పేర్కొన్నారు.

## సృష్టి ఫర్టిలిటీ కేసు సిట్‌కు అప్పగింత

సృష్టి ఫర్టిలిటీ కేసు సిట్‌కు అప్పగింత




వార్త 2లో



## మోడీతో పాక్‌కు తీవ్ర నష్టం

- భారత్‌పై యుద్ధం మినహా మరోదారి లేదు
- పాక్ మాజీ మంత్రి బిలావల్ భుట్టో ప్రేలాపన

వార్త 2లో




## చందానగర్‌లో భారీ దోపిడీ

- ఖజానా జ్యువెలర్స్‌పై కాల్పులు
- బంగారం, వెండి, నగదు అపహరణ
- రంగంలోకి దిగిన పోలీసులు.. గాలింపు ముమ్మరం

వార్త 2లో



## తెలంగాణకు భారీ వర్ష సూచనతో అప్రమత్తం

- 72 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశం
- కరెంట్, మంచినీటి ఇబ్బంది రాకుండా చర్యలు
- ఉద్యోగులకు మూడురోజుల పాటు సెలవులు రద్దు
- అధికారులు, కలెక్టర్లతో సిఎం రేవంత సమీక్ష

తెలంగాణలో రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలతో ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. అధికారులు, జిల్లా కలెక్టర్లు, మంత్రులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మూడు రోజుల పాటు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు.



వార్త 2లో

## సిబిఐకి న్యాయవాద దంపతుల హత్య కేసు

స్వాగతించిన మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

న్యాయవాదులు గట్టు- వామనరావు దంపతుల హత్యకేసును సీబీఐకి అప్పగించడాన్ని స్వాగతిస్తున్నామని తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. హైదరాబాద్ అబిడ్స్‌లోని ఓ కార్యక్రమానికి హాజరైన మంత్రి.. ఈ విషయంపై మాట్లాడారు. గత ప్రభుత్వం హయాంలో వామనరావు దంపతులను దారుణంగా హత్య చేస్తే విచారణ కూడా సరిగ్గా చేపట్టలేదని మంత్రి విమర్శించారు. దీంతో వామనరావు తండ్రి వెంకటరావు సుప్రీంకోర్టును ఆశ్రయించారని తెలిపారు. సుప్రీంకోర్టు తాజాగా ఈ కేసును సీబీఐకి అప్పగించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. వారి హత్యలో గత ప్రభుత్వంలోని కొంతమంది పెద్దల హస్తం ఉందని ఆరోపించారు. న్యాయవ్యవస్థపై పూర్తి విశ్వాసం ఉందని, దోషులు ఎంతటివారైనా చట్టం నుంచి తప్పించుకోలేరన్నారు.

# మంత్రి పదవిపై మరోమారు రాజగోపాల్ కస్సుబుస్సు

## ఇద్దరం అన్నదమ్ములం సమర్థులమే అని వ్యాఖ్య

## ఖమ్మంకు లేని నిబంధన నల్లగొండకే ఎందుకో

నల్గొండ, అక్షరకలం ప్రతినిధి

మంత్రి పదవి విషయంలో తనకుకావాలనే అన్యాయం చేయడంపై మరోమారు కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పార్టీనేతల తీరుపై విమర్శలు గుప్పించారు. కేబినేట్‌లో ఇద్దరు అన్నదమ్ములకు పదవులు ఇవ్వడం సాధ్యం కాదని చెబుతున్నవారు, పార్టీలో ఇద్దరు ఉన్నారని ముందు తెలియదా అని కూడా ప్రశ్నించారు. మంత్రి పదవి విషయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మునుగోడు మండలం ఎలగలగూడెంలో రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్సీ నెలికంటి సత్యంతో కలిసి కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్ గోపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తన నియోజకరవ్గం మునుగోడు ప్రజలకు అన్యాయం జరిగితే తనకు అన్యాయం జరిగినట్లేనని రాజ్ గోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. తనకు అన్యాయం జరిగితే ఫర్వాలేదు కానీ మునుగోడు ప్రజలకు అన్యాయం చేయొద్దని.. గత ప్రభుత్వానికి చెప్పానని.. ఈ ప్రభుత్వానికి కూడా చెబుతున్నానని పేర్కొన్నారు. కాంగ్రెస్ హై కమాండ్ తనకు మంత్రి పదవి ఇస్తానని మాట ఇచ్చింది, మంత్రి పదవి ఇచ్చినప్పుడు ఇవ్వండి కానీ.. అప్పటివరకు మాత్రం మునుగోడు అభివృద్ధికి సహకరించి ఒక్క రూపాయి కూడా ఆపొద్దని కోరారు. తనకు మంత్రి పదవి ఇస్తామన్నమాట ఆలస్య మైందని.. సమీకరణాలు కుదరటం లేదని ఇప్పుడు ఎందుకు అంటున్నారని ప్రశ్నించారు. తనకు మంత్రి పదవి ఇవ్వడం ఎందుకు కుదరటం లేదు.. ఆ సమీకరణలు రాకుండా ఎవరడ్డుకుంటున్నారు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. తనను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకునే సమయంలో మంత్రి పదవి ఇస్తాననే తీసుకున్నారని గుర్తుచేశారు. అప్పుడు తాము ఇద్దరం అన్నదమ్ములం కాంగ్రెస్‌లోనే ఉన్నామని తెలియదా అని నిలదీశారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో మంత్రి పదవి ఇస్తానని రెండోసారి హామీ ఇచ్చారని.. అప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీలో తాము ఇద్దరం అన్నదమ్ములం ఉన్నామని గుర్తులేదా అని కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రశ్నించారు. ఒడ్డు దాటే వరకు ఓడ మల్లయ్య.. ఒడ్డు దాటాక బోడి మల్లయ్య అన్న చందంగా కొంతమంది నేతల పరిస్థితి ఉందని విమర్శించారు. తొమ్మిది మంది ఎమ్మెల్యేలు ఉన్న ఖమ్మం జిల్లాకి ముగ్గురు మంత్రులు ఉన్నారు కదా అని ప్రశ్నించారు. 11 మంది ఎమ్మెల్యేలు ఉన్న నల్గొండ జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉండటం తప్పా అని నిలదీశారు. ఇద్దరం అన్నదమ్ముల్లో ఇద్దరం సమర్థులమేనని, ఇద్దరం గట్టి వాళ్లమేనని.. ఇద్దరికీ మంత్రి పదవులు ఇస్తే తప్పేంటని ప్రశ్నల వర్షం కురిపించారు. మంత్రి పదవి ఇవ్వడానికి ఆలస్యమైనా సరే తాను ఓపిక పడుతానని కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మంత్రి పదవి ఇస్తామని మాటిచ్చారు.. ఇచ్చినప్పుడు ఇవ్వండి. ఇద్దరం అన్నదమ్ములం ఉన్నామని పార్టీలోకి తీసుకున్నప్పుడు తెలియదా? లోక్‌సభ ఎన్నికల్లో రెండోసారి హామీ ఇచ్చినప్పుడు తెలియదా? అన్నదమ్ముల్లో ఇద్దరం సమర్థులమే.. ఇద్దరికీ మంత్రి పదవులు ఇస్తే తప్పేంటి? ఆలస్యమైనా సరే ఓపిక పడుతున్నా? అని అన్నారు.

# కుక్కలను పూర్తిగా నిర్మూలించడం సరికాదు

## వాటికి షెల్టర్లు ఏర్పాటుచేసి, స్టెరిలైజేషన్ చేయాలి

## కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ అభిప్రాయం

## సుప్రీం ఆదేశాలు పునః పరిశీలించాలన్న అడవి శేష్

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

ఢిల్లీ, ఎన్సీఆర్‌లలో వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భిన్నంగా స్పందించారు. రోజు రోజుకు మనం సైన్స్, మానవత్వం లేని ప్రాచీన యుగంలోకి వెళ్లిపోతున్నట్లుగా ఉందన్నారు. మూగజీవాలైన కుక్కలు సమాజంలో పెద్ద సమస్య కాదని.. వాటిని పూర్తిగా నిర్మూలించడం సరైన చర్య కాదని అన్నారు. కుక్కల నుంచి ప్రజలకు భద్రత కల్పించాలనుకుంటే వాటికి స్థానికంగా షెల్టర్ల ఏర్పాటు, స్టెరిలైజేషన్, టీకాలు వేయడం వంటి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వీధి కుక్కల అంశంలో 'సుప్రీం' ఇచ్చిన ఆదేశాలను పునఃపరిశీలించాలని అభ్యర్థిస్తూ సినీ నటుడు అడివి శేష్ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌కు లేఖ రాశారు. ఈ విషయంలో ఢిల్లీ సీఎం రేఖా గుప్తాకు కూడా లేఖ రాసినట్లు- ఆయన వెల్లడించారు. తీర్పుపై ఇప్పటికే పలు జంతు హక్కుల సంస్థలు ఆక్షేపణ తెలిపాయి. కేంద్ర మాజీమంత్రి, జంతు హక్కుల కార్యకర్త మేనకా గాంధీ సైతం ఈ విషయాన్ని లేవనెత్తారు. ఈ తీర్పు ఆచరణ సాధ్యం కాదన్నారు. ఢిల్లీలో 3 లక్షల వీధి కుక్కలున్నాయి. వీటికోసం 3 వేల షెల్టర్లు కావాలి. వీటి ఏర్పాటుకు రూ.15 వేల కోట్లు-ఖర్చు చేసే పరిస్థితిలో ఢిల్లీ ప్రభుత్వం ఉందా? అని ప్రశ్నించారు. ఢిల్లీ వీధుల్లో కుక్కల బెడద, కుక్కకాటు-, రేబిస్ వంటి కారణాల వల్ల మరణాలు పెరుగుతుండటం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ.. కుక్కలను దూరంగా ఉన్న షెల్టర్లకు తరలించాలని సోమవారం సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీనిపై కేంద్ర ప్రభుత్వ వాదనలు మాత్రమే వింటామని.. తమ ఆదేశాలకు వ్యతిరేకంగా జంతు ప్రేమికులు, ఇతర పార్టీలు, సంస్థలు వేసిన పిటిషన్లను విచారించబోమని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్రజాప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఈ ఆదేశాలు జారీ చేశామని ధర్మాసనం పేర్కొంది. వీలైనంత త్వరగా ఢిల్లీలోని అన్ని ప్రాంతాల నుంచి కుక్కలను దూర ప్రాంతాలకు తరలించాలని అధికారులను అదేశించింది.

# బండి సంజయ్‌కు కెటిఆర్ లీగల్ నోటీస్ జారీ

## నిరాధార ఆరోపణలతో ప్రతిష్టకు భంగం

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కల్వకుంట్ల తారక రామారావు మంగళవారం లీగల్ నోటీసులు పంపించారు. ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని, నిరాధారమైనవని, అవి తన ప్రతిష్టను దిగజార్చే ఉద్దేశంతో చేసినవని కేటీఆర్ లీగల్ నోటీసులో పేర్కొన్నారు. ఈ నెల 8వ తేదీన బండి సంజయ్ నిర్వహించిన పత్రికా సమావేశంలో చేసిన ఆరోపణలపై కేటీఆర్ ఈ నోటీసులను పంపించారు. బండి సంజయ్ చేసిన ఆరోపణలు నిరాధారమైనవని, దురుద్దేశ పూరితమైనవని కేటీఆర్ తరపు న్యాయవాదులు నోటీసులో తెలిపారు. బండి సంజయ్ తన హోదాను దుర్వినియోగం చేస్తూ, ప్రజల్లో తన ప్రతిష్టను దిగజార్చడానికి ప్రయత్నిస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. కేవలం రాజకీయంగా వార్తల్లో నిలిచేందుకు అడ్డగోలుగా ప్రాపగండ చేస్తున్న బండి సంజయ్ పదేపదే ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్ అయ్యారు. బండి సంజయ్ ఆరోపణలతో తన ప్రతిష్టకు భంగం కలిగిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు-తో పాటు- ఆ తర్వాత మంత్రిగా తాను అనేక రంగాల్లో అద్భుతమైన సేవలు అందించానని చెప్పుకొచ్చారు. అయితే బండి సంజయ్ పదేపదే చేస్తున్న వ్యాఖ్యలతో తన క్లయింట్ కేటీఆర్ పరువుకి భంగం కలుగుతుందని నోటీసులో న్యాయవాదులు పేర్కొన్నారు. మీడియా సమావేశంలో బండి సంజయ్ చేసిన ఏ వ్యాఖ్యలకు కూడా ఎలాంటి సాక్ష్యాధారాలు లేవని, ఒక పార్లమెంటు- సభ్యుడుగా, కేంద్ర మంత్రిగా బాధ్యత కలిగిన పదవుల్లో ఉండి మరొక శాసనసభ్యుడుపైన అసత్య పూరిత అడ్డగోలు వ్యాఖ్యలు చేశారని లీగల్ నోటీ-సులో కేటీ-ఆర్ న్యాయవాదులు ప్రస్తావించారు. బండి సంజయ్ చేసిన ఆరోపణలకు ఎలాంటి ఆధారం లేదని, ఇవి కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే చేశారని నోటీ-సులో వెల్లడించారు. ఈ నేపథ్యంలో బండి సంజయ్ కేటీఆర్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. కేటీఆర్ అతని కుటుంబ సభ్యులపై భవిష్యత్తులో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎలాంటి దురుద్దేశపూర్వక వ్యాఖ్యలు చేయకుండా ఉండాలని నోటీ-సులో కోరారు. నోటీసులు అందిన ఏడు రోజుల్లోగా ఈ డిమాండ్లను పాటించని పక్షంలో, చట్టపరంగా సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఆరోపణలతో కలిగిన నష్టానికి బండి సంజయ్ బాధ్యత వహించాల్సి ఉంటుందని నోటీసులో కేటీఆర్ న్యాయవాదులు పేర్కొన్నారు.

# మోడీతో పాక్‌కు తీవ్ర నష్టం

## భారత్‌పై యుద్ధం మినహా మరోదారి లేదు

## పాక్ మాజీ మంత్రి బిలావల్ భుట్టో ప్రేలాపన

లాహోర్, అక్షరకలం ప్రతినిధి

నరేంద్ర మోదీ సారథ్యంలోని భారత ప్రభుత్వ చర్యలు పాక్‌కు చాలా నష్టం కలిగించాయి. ఈ చర్యలకు మనమంతా ఐకమత్యంగా ఎదురొడ్డి నిలవాలని పాకిస్థాన్‌కు చెందిన మాజీమంత్రి బిలావల్ భుట్టో అన్నారు. అధికారంలో లేకపోవడంతో ఖాళీగా ఉన్న ఆయన తన పార్టీని అధికారంలోకి తీసుకునిరావాలంటే భారత్ వ్యతిరేక వైఖరితో ముందుకు సాగాలని నిర్ణయించుకున్నట్లుగా ఉంది. గతంలో మోడీపైనా విపరీత వ్యాఖ్యలు చేసిన భిలావల్ తాజాగా సింధు జలాల ఒప్పందం నిలుపుదల ఇలాగే కొనసాగితే భారత్‌పై యుద్ధం మినహా పాక్‌కు మరో ప్రత్యామ్నాయం ఉండకపోవచ్చని వార్నింగ్ ఇచ్చారు. పాక్ ప్రజలు యుద్ధానికి సమర్థులంటూ రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. 'మేము యుద్ధం ప్రారంభించ లేదు. కానీ, ఆపరేషన్ సిందూర్ లాంటి దాడులు మళ్లీ చేస్తే పాక్‌లోని అన్ని ప్రావిన్స్‌ల (రాష్ట్రాలు) ప్రజలు మీతో (భారత్) పోరాడేందుకు సిద్ధమే. ఈ యుద్ధంలో భారత్‌కు ఓటమి తప్పదు' అని అన్నారు. పహల్గాం ఉగ్ర దాడి తరువాత భారత్ పాక్‌పై ఆపరేషన్ సిందూర్‌ను ప్రయోగించిన విషయం తెలిసిందే. పాక్‌కు గట్టి బుద్ధి చెప్పేందుకు సింధు నదీ జలాల ఒప్పందం అమలును కూడా నిలిపివేసింది. దీంతో, పాక్‌లో నదీ జలాల కొరత ఏర్పడింది. ఈ నేపథ్యంలో తప్పును సరిదిద్దుకోవాల్సిన పాక్ నేతలు తమ దేశ ప్రజల్లో భారత్‌పై అకారణ ద్వేషం రగిలించి రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే పాక్ ఆర్మీ చీఫ్ మునీర్.. అణుబాంబు ప్రయోగిస్తామంటూ ఉన్మాదంతో ఊగిపోయారు. పాక్ ఉనికికి ముప్పు వస్తే తమతో పాటు- సగం ప్రపంచం అంతమైపోతుందని హెచ్చరించారు. సింధు జలాలను అడ్డుకునేందుకు భారత్ చేపట్టే నిర్మాణాలను కూడా కూల్చేస్తామని అన్నారు. నిర్మాణాలు పూర్తయ్యే వరకూ వేచి చూసి ఆపై ధ్వంసం చేస్తామని హెచ్చరించారు. సింధు జలాలు భారతీయ కుటుంబ ఆస్తి కాదని కామెంట్ చేశారు. ఈ నదీ జలాల ఒప్పందం నిలుపుదలతో 250 మిలియన్‌ల మంది పాకిస్థానీలకు ఆహార కొరత ఏర్పడే ప్రమాదం ఉందని అన్నారు. మునీర్ వ్యాఖ్యలకు భారత్ గట్టిగా బదులిచ్చింది. ఈ బాధ్యతారహిత వ్యాఖ్యలను ప్రపంచం అర్థం చేసుకుందని కామెంట్ చేసింది. పాక్‌లో అణ్వాయుధాలకు భద్రత లేదని, అక్కడి మిలిటరీ టెర్రరిస్టులతో కుమ్మక్కయ్యిందని ఈ వ్యాఖ్యలు మరోసారి స్పష్టం చేశాయని భారత విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. తాజాఆ బిలావల్ భుట్టో వ్యాఖ్యలుకూడా ప్రజలను రెచ్చగొట్టేందుకే అని అర్థం చేసుకోవచ్చు.

# చందానగర్‌లో భారీ దోపిడీ

## ఖజానా జ్యువెలర్స్‌పై కాల్పులు

## బంగారం, వెంటి, నగదు అపహరణ

## రంగంలోకి దిగిన పోలీసులు.. గాలింపు ముమ్మరం

హైదరాబాద్,

హైదరాబాద్ మహా నగరంలో ఓ జ్యువెలరీ షాపులో కాల్పులు జరిపిన దుండగులు భారీ దోపిడీకి ఒడిగట్టారు. చందానగర్‌లోని ఖజానా జ్యువెలర్స్ షాపులో కొంతమంది దుండగులు దొంగతనానికి పాల్పడ్డారు. ఒక్కసారిగా దుకాణం లోపలికి ప్రవేశించిన దొంగలు తుపాకులతో బెదిరింపులకు దిగారు. అక్కడున్న సిబ్బంది బెదిరించి పెద్దఎత్తున నగలు ఎత్తుకెళ్లారు. వారిని అడ్డుకునేందుకు సిబ్బంది ప్రయత్నించగా.. కాల్పులకు తెగపడ్డారు. షాపు డిప్యూటీ మేనేజర్ కాళ్లపై రెండు రౌడ్ల కాల్పులు జరిపారు దుండగులు. ఈ దాడిలో అతనికి తీవ్రగాయాలు అయ్యాయి. అనంతరం సీసీ కెమెరాలపైనా కాల్పులు జరిపారు. షాపు తెరిచిన 5 నిమిషాల్లోనే భారీ దోపిడీకి పాల్పడి అక్కడ్నుంచి కేటుగాళ్లు ఉడాయించారు. షాపు సిబ్బంది, స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. అయితే, దోపిడీ అనంతరం దుండగులంతా జహీరాబాద్ వైపు పారిపోయినట్లు- గుర్తించారు. ఈ మేరకు జిల్లా సరిహద్దు పోలీసులను అలర్ట్ చేశారు. కాగా, నిందితులను పట్టుకునేందుకు 10 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు సైబరాబాద్ సీపీ వెల్లడించారు. కెపిహెచ్‌బిలో దోపిడీకి పాల్పడిన ముఠానే ఖజానా జ్యువెలర్స్‌లోనూ కాల్పులు జరిపి దొంగతనం చేసినట్లు- తెలిపారు. 20 తులాల బంగారం, రూ.3లక్షలను ఎత్తుకెళ్లినట్లు పేర్కొన్నారు. కాగా, ఖజానా జ్యువెలర్స్‌లో భారీగానే గోల్డ్ చోరీ అయినట్లు తెలుస్తోంది. ఈక్రమంలో ఎదురుతిరిగిన సిబ్బందిపై కాల్పులు జరిపారు. ఆరుగురు దుండగులు.. రెండు రౌండ్ల ఫైరింగ్ జరిపారు. తొలుత తుపాకీతో బెదిరించిన దుండగులు.. సిబ్బందిని లాకర్ కీ అడిగారు. వారు కీ ఇవ్వకపోవడంతో డిప్యూటీ-మేనేజర్‌పై కాల్పులు జరిపారు. లోపల బంగారు ఆభరణాలకు సంబంధించిన స్టాల్స్ విరగ్గొట్టి సిబ్బందిపై దాడులకు సైతం పాల్పడ్డారు. నగల దుకాణ సిబ్బంది భయంతో పోలీసులకు కాల్ చేశారు. ఈక్రమంలో అక్కడికి చేరుకున్న పోలీసులను చూసి దుండగులు పారిపోయారు. నిందితుల కోసం పది బృందాలను ఏర్పాటు-చేసి గాలిస్తున్నారు. ఉదయం 10.30 గంటలకు దొంగల ముఠా దుకాణంలో చొరబడిందని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి తెలిపారు. బంగారు ఆభరణాలు ఉన్న కౌంటర్లను దుండగులు తెరవలేకపోయారని పేర్కొన్నారు. వెండి ఆభరణాలు ఉన్న కౌంటర్లు ధ్వంసం చేసి వెండి వస్తువులు ఎత్తుకెళ్లారని తెలిపారు. వెండి ఎంత ఎత్తుకెళ్లారనే విషయంలో ఇంకా స్పష్టత రాలేదన్నారు. బుల్లెట్ గాయమైన డిప్యూటీ- మేనేజర్ పరిస్థితి బాగానే ఉందని వివరించారు.

# సృష్టి ఫర్టిలిటీ కేసు సిట్‌కు అప్పగింత

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

హైదరాబాద్,

సృష్టి ఫెర్టిలిటీ స్కాం కేసును ప్రభుత్వం సిట్‌కు అప్పగించింది. ఇందులో అనేక దందాలు తోడవ్వడంతో దీనిపై లోతైన విచారణ కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసును సిట్‌కు అప్పగించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మంగళవారంఈ కేసుకు సంబంధించిన విషయాలను హైదరాబాద్ నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ మీడియాకు వెల్లడించారు. సృష్టి కేసును సీసీఎస్ సిట్‌కి బదిలీ చేసినట్లు తెలిపారు. ఈ కేసులో 25 మంది నిందితులను అరెస్ట్ చేశామని వెల్లడించారు. సృష్టి కేసులో 8 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామని వివరించారు. ఓ కేసులో సృష్టి యాజమాన్యం బాధితులకు చనిపోయిన బిడ్డను చూపించారని చెప్పుకొచ్చారు. మరో కేసులో రూ.15 లక్షలు ఎక్కువగా ఇవ్వాలని సృష్టి యాజమాన్యం డిమాండ్ చేసిందని తెలిపారు డీసీపీ రష్మీ పెరుమాళ్. విశాఖపట్నంలో కూడా సరోగసీ పేరుతో మోసం చేశారని డీసీపీ రష్మీ పెరుమాళ్ పేర్కొన్నారు. బాధితులకు ఇచ్చిన బేబీ గర్ల్‌కి డీఎన్ఏ టెస్ట్ చేసి సరి పోల్చినప్పుడు ఈ వ్యవహారం బయట పడిందని వెల్లడించారు. ఈ కేసులో చాలామంది డాక్టర్ల ప్రమేయం ఉందని తెలిపారు. విశాఖపట్నంలోని డాక్టర్లు విద్యులత, రవిను అరెస్ట్ చేశామని పేర్కొన్నారు. వైజాగ్‌కి చెందిన డాక్టర్ విద్యులతతో పాటు- డాక్టర్ రవి, డాక్టర్ ఉషను అరెస్ట్ చేశామని వివరించారు. సికింద్రాబాద్‌లో ఉన్న హాస్పిటల్‌ను కేవలం కన్సల్టెన్సీగా మాత్రమే వాడుకున్నారని గుర్తుచేశారు. ఇక్కడ ఒ÷ఎఎ పేరుతో శాంపిల్స్ తీసుకుంటున్నారని చెప్పారు. మిగతా సరోగసీ ప్రాసెస్ అంతా వైజాగ్‌లో చేస్తున్నారని తెలిపారు. ఈ కేసులో ఇప్పటివరకు 25 మందిని అరెస్ట్ చేశామని వెల్లడించారు డీసీపీ రష్మీ పెరుమాళ్. వీరిలో చాలామంది మహిళలు ఉన్నారని... మహిళా నిందితుల్లో చాలామంది అండాలు అమ్ముకున్న వారు ఉన్నారని, సరోగసీ తల్లులుగా నటించిన వాళ్లు ఉన్నారని తెలిపారు. ఎవరైనా దంపతులు సరోగసీ కోసం అప్రోచ్ అవగానే.. వాళ్లకు కొన్నిరోజుల తర్వాత ఒక ఫేక్ అల్ట్రా స్కాన్ రిపోర్ట్ పంపుతారని చెప్పుకొచ్చారు. సరోగసీ పద్ధతిలో మీకు పుట్టబోయే పాప స్కానింగ్ రిపోర్ట్ అని చెబుతారని అన్నారు. అదే సమయంలో డాక్టర్ నమ్రత ఏజెంట్లు- ఓ గర్భిణిని వెతికి పెడతారని తెలిపారు. 9 నెలల తర్వాత వైజాగ్‌లో డెలివరీ చేసి.. ఆ శిశువును సరోగసీ ద్వారా పుట్టిన పాప అని చెప్పి దంపతులకు అప్పగిస్తారని నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ పేర్కొన్నారు.

# చెరువులో మునిగి కవల సోదరుల మృతి

కామారెడ్డి,

స్నానం కోసం చెరువుకు వెళ్లిన ఇద్దరు అన్నదమ్ములు గల్లంతైన సంఘటన కామారెడ్డి జిల్లాలో చోటుచేసుకొంది. ఎస్ఐ రంజిత్ తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని తిమ్మకుపల్లికి చెందిన కవల సోదరులు రామ్, లక్ష్మణ్(13)లు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్నారు. సోమవారం సాయంత్రం స్కూల్ నుంచి ఇంటికి వచ్చి సమీపంలోని చెరువుకు స్నానానికి వెళ్లారు. చెరువు లోతు ఎక్కువగా ఉండటంతో ఈత రాక ఇద్దరూ మునిగిపోయి గల్లంతయ్యారు. పోలీసులకు ఫిర్యాదు చేయగా గజ ఈతగాళ్ల సహాయంతో వెతికించడంతో మంగళవారం ఉదయం ఇద్దరు అన్నదమ్ముల మృతదేహాలు బయటపడ్డాయి. కవల సోదరుల మృతితో ఆ ప్రాంతంలో విషాదఛాయలు అలముకొన్నాయి.

# తెలంగాణకు భారీ వర్ష సూచనతో అప్రమత్తం

## 72 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశం

## కరెంట్, మంచినీటి ఇబ్బంది రాకుండా చర్యలు

## ఉద్యోగులకు మూడురోజుల పాటు సెలవులు రద్దు

## అధికారులు, కలెక్టర్లతో సిఎం రేవంత సమీక్ష

హైదరాబాద్,

తెలంగాణలో రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలతో ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. అధికారులు, జిల్లా కలెక్టర్లు, మంత్రులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మూడు రోజుల పాటు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో ముందస్తు చర్యలపై సీఎం రేవంత్ దిశానిర్దేశం చేశారు. భారీ వర్షాలపై 72 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఇంచార్జి మంత్రులు, అధికారులకు సూచించిన సీఎం.. రానున్న మూడు రోజులు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. హైదరాబాద్‌తో పాటు వరద ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అకస్మిక వరదలు సంభవించినపుడు ఎయిర్ లిఫ్టింగ్ చేసేందుకు అవసరమైన హెలికాప్టర్స్ ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని చెప్పారు. విద్యుత్ కు సంబంధించి అత్యవసర సమయాల్లో ఉపయోగించుకునేందుకు వీలుగా మొబైల్ ట్రాన్స్‌ఫర్స్ అందుబాటు లో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్ లో వరదలపై హైడ్రా అప్రమత్తంగా వ్యవహరించాలని చెప్పారు. 24 గంటలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని చెప్పారు. స్కూల్స్, కాలేజీలు, ఐటీ-సెక్టార్ ఉద్యోగులకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులు తగిన నిర్ణయం



తీసుకోవాలన్నారు. భారీ వర్షాల సమయంలో బయటకు రాకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. వర్షాలు, వరదలపై మీడియా ద్వారా సమాచారం చేరవేయాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ సిబ్బందిని అప్రమత్తం చేయాలని పేర్కొన్నారు. భారీ వర్షాలు ఉన్న జిల్లాలకు ముందే సిబ్బందిని తరలించాలని అన్నారు. ఆయా జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల ఉద్యోగుల సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించేందుకు హెల్ప్‌లైన్ నంబర్లు ఏర్పాటు- చేయాలని రేవంత్ అన్నారు. వైద్యులు అత్యవసర పరిస్థితుల్లో సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. హైదరాబాద్‌లో వరద ప్రభావిత ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా చూడాలని స్పష్టం చేశారు. కంట్రోల్ రూమ్ ద్వారా అధికారులను అప్రమత్తం చేయాలని తెలిపారు. భారీ వర్షాలు, రెడ్ అలర్ట్ ఉన్న జిల్లాల్లో సీనియర్ అధికారులను నియమించాలని అన్నారు.



# ఆస్తిని రాయించుకుని తల్లిని గెంటేసిన తనయుడు

## ఎయిడ్స్ ఉందని ప్రచారంతో చేసిన దుర్మార్గుడు

## న్యాయం కోసం కలెక్టర్‌ను ఆశ్రయించిన తల్లి

**జోగులాంబ గద్వాల,**

సమాజంలో రోజురోజుకూ దుర్మార్గాలు పెరిగిపోతున్నారు. ఆస్తి కోసం కొందరు దుర్మార్గులు ఎంతకైనా తెగిస్తున్నారు. నవమాసాలు మోసిన కన్న తల్లినే కడతేర్చుతున్నారు. ఇలాంటి ఘటనలు ఇప్పటికే ఎన్నో జరిగాయి. తాజాగా మరో నీచమైన ఘటన వెలుగులోకి వచ్చింది. ఆస్తి మొత్తం రాయించుకున్నాక.. కన్న తల్లికి ఎయిడ్స్ ఉందని కొడుకే పుకార్లు పుట్టించి ఇంట్లో నుంచి గెంటేశాడు. సభ్య సమాజం సిగ్గుతో తలదించుకునే ఈ ఘటన జోగులాంబ గద్వాల జిల్లాలో చోటుచేసుకుంది. గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం రామాపురం గ్రామానికి చెందిన హుస్సేన్‌బీ (80) పేరిట 8 ఎకరాల భూమి ఉంది. జీవిత కాలం దగ్గరుండి మరీ చూసుకుంటానని చిన్న కుమారుడు ఇస్మాయిల్ ఆమెను ఇంటికి తీసుకెళ్లాడు. కసాయి కుమారుడి మాటలు నమ్మిన హుస్సేన్‌బీ తన పేరుపై ఉన్న భూమిని కొడుకు ఇస్మాయిల్, కోడలు సాభేరాభాను పేరిట రాయించింది. రామాపురం శివారు, జూలకల్ శివారులోని భూమిని శాంతినగర్ తహసీల్దార్ కార్యాలయంలో గిఫ్ట్ డీడ్ కింద రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. హుస్సేన్‌బీ పేరిట ఉన్న మొత్తం భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నాక కొడుకు ఇస్మాయిల్, కోడలు సాభేరాభాను ప్లేట్ మార్చారు. కొడుకు తల్లిని వేధించడం మొదలు పెట్టాడు. ఇంట్లో నుంచి వెళ్లిపోవాలని ఎన్నో మాటలు అన్నాడు. చివరకు తల్లికి ఎయిడ్స్ ఉందని ప్రచారం చేసి ఇంటి నుంచి గెంటేశాడు. దాంతో గ్రామంలో ఆమెకు కనీసం ఎవరూ మంచినీరు కూడా ఇవ్వలేదు. సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు కె.మోహన్ రావు సాయంతో జిల్లా కలెక్టర్, ఎస్పీలను హుస్సేన్‌బీ ఆశ్రయించారు. తన రెండో కుమారుడు, కోడలు నమ్మించి మోసం చేశారని, తన బాగోగులు చూడటం లేదని, మానసికంగా కృంగదీశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తన వద్ద ఉన్న తులం బంగారం, బ్యాంక్ ఖాతాలోని డబ్బు తీసుకున్నారని తెలిపారు. గిఫ్ట్ డీడ్‌ను రద్దు చేసి.. మళ్లీ తన పేరున భూమి నమోదు చేయాలని కోరారు. తన ఇంటిలో ఎవరూ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను హుస్సేన్‌బీ కోరారు. న్యాయం చేస్తామని కలెక్టర్, ఎస్పీలు ఆమెకు హామీ ఇచ్చారు.

# భారీ వర్షాంతో వరంగల్ అతలాకుతలం

## అనేక కాలనీల్లో మోకాలు లోతు నీళ్లు

## వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం

**వరంగల్,**

వరంగల్ జిల్లాలో మంగళవారం కుండపోత వర్షం కురిసింది. వరంగల్ నగరంలో వర్షం దంచి కొట్టింది. వరంగల్ నగరంలోని వివేకానంద కాలనీ, సాయి గణేష్ కాలనీ, శివనగర్, ఎన్టీఆర్ నగర్ కాలనీల్లోకి వరద నీరు భారీగా చేరింది. భారీ వర్షానికి గోకుల్ నగర్, శాంతి నగర్, కాలనీలకు ముంపు ముప్పు పొంచి ఉంది. కరీమాబాద్, రంగశాయిపేట, కాశీబుగ్గ ప్రాంతాలు మోకాళ్ల లోతు వరద నీళ్లలో కూరుకుపోయాయి. సోమవారం అర్ధరాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో ప్రధాన రహదారులపై నీరు చేరడంతో వరంగల్ నగరంలో వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. లోతట్టు- ప్రాంతాల్లో ఇళ్లు, షాపుల్లోకి వరద నీళ్లు రావడంతో స్థానికులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొన్నారు. గడిచిన 12 గంటల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాలో 92.9 మిల్లీమీటర్లకు పైగా వర్షపాతం నమోదైంది. లోతట్టు- ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అత్యవసర సహాయం కోసం హెల్ప్ లైన్ నంబర్లు ఏర్పాటు- చేశారు

# మధ్య బంగాళాఖాంతంలో ఉపరితల ఆవర్తనం

## తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన

**విశాఖపట్టణం,**

మధ్య బంగాళాఖాంతంలో ఉపరితల ఆవర్తనం ఆవరించింది. బుధవారం నాటికి ఇది అల్ప పీడనంగా బలపడే అవకాశం ఉంది. ఆరు రోజులపాటు- ఏపీకి విస్తారంగా వానలు కురిసే అవకాశం ఉంది.. నేడు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.. రేపు కొన్ని జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయి.. ఏలూరు, పశ్చిమగోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు,బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల జిల్లా రేపు భారీ నుంచి అతి భారీ వర్షాలతో పాటు తీరం వెంబడి 40-50 కిమీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయి.. మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ వెల్లడించింది.. మరోవైపు అల్పపీడన ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో గత 5-6 రోజులుగా కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. భారీగా వానలతో దాదాపుగా అన్ని జిల్లాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. భారీ వరదలకు చెరువులు, జలాశయాలు నిండిపోయాయి. మరోవైపు రహదారులపై వరద చేరడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. భారీ వర్షాలకు హైదరాబాద్ నగర వ్యాప్తంగా జనజీవనం స్తంభించిపోయింది. ప్రయాణికులు గంటల పాటు- ట్రాఫిక్‌లో చిక్కుకుపోతున్నారు. హైదరాబాద్‌లో భారీ వర్షం పడనుందని వాతావరణ శాఖ తెలిపింది. హైదరాబాద్ నగర వ్యాప్తంగా భారీ వర్ష సూచన నేపథ్యంలో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు అప్రమత్తం అయ్యారు. నగర వాసులకు ఓ సూచన చేశారు. అత్యవసరం అయితేనే బయటకు రావాలని సూచించారు. మధ్యాహ్నం 3 గంటల్లోగా ఇళ్లకు చేరుకునేలా ఎ÷-లాన్ చూసుకోవాలని పేర్కొన్నారు. ట్రాఫిక్ రద్దీని నివారించడానికి సాయంత్రం షిఫ్ట్ ఉన్నవారు ఇంటి నుంచే పని చేసేలా ఎ÷-లాన్ చేసుకోవాలని ఓ ప్రకటన రిలీజ్ చేశారు.

# అమెరికాలో రోడ్డు ప్రమాదం

## హైదరాబాద్ విద్యార్థిని శ్రీజావర్మ దుర్మరణం

**హైదరాబాద్,**


అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన విద్యార్థిని మృతి చెందింది. ఎంఎస్ కోసం అమెరికా వెళ్లిన శ్రీజావర్మ రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. శ్రీజావర్మ ఈ మధ్యే ఎంఎస్ పూర్తి చేసింది. భారత కాలమానం ప్రకారం సోమవారం రాత్రి అపార్ట్‌మెంట్ నుంచి బయటకు వచ్చి భోజనం చేసేందుకు కారులో రెస్టరంట్‌కు వెళ్లింది. భోజనం చేసి తిరిగి వస్తుండగా ఆమె వాహనాన్ని ట్రక్కు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శ్రీజా వర్మ తీవ్రంగా గాయపడి మృతిచెందింది. ప్రమాదం జరిగిన సమయంలో కారులో శ్రీజా వర్మతో పాటు ఆమె స్నేహితురాలు కూడా ఉన్నట్లు- సమాచారం. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట జిల్లా రామారుకల గ్రామానికి చెందిన శ్రీనివాస్ వర్మ, హేమలత దంపతులకు శ్రీజా వర్మ, శ్రేయా వర్మ అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. శ్రీనివాస్ వర్మ దంపతులు బతుకుదెరువు కోసం కొన్నేళ్ల క్రితం నగరానికి వలస వచ్చారు. మేడ్చల్ జిల్లా గండిమైసమ్మ చౌరస్తా సమీపంలోని శ్రీకృష్ణానగర్‌లో నివాసముంటున్నారు. శ్రీనివాస్ వర్మ డ్రైవర్‌గా పనిచేస్తుండగా.. ఆయన భార్య ఓ ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్నారు. వీరి పెద్ద కుమార్తె శ్రీజా వర్మ ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లింది. శ్రీనివాస్ వర్మ చిన్న కుమార్తె శ్రేయా వర్మ సైతం ఎంఎస్ చేసేందుకు 20 రోజుల క్రితం అమెరికా వెళ్లింది. ఈ వార్త తెలియడంతో తల్లిదండ్రులు, బంధువులు కన్నీరు మున్నీరయ్యారు.

# రెండు జడ్పీటీసిల కోసం ఇంత దారుణమా

## దొంగ ఓట్లతో ప్రజాస్వామ్యం అపహాస్యం

## టిడిపి ఏజెంట్‌లా డిఐజి కోయ ప్రవీణ్

## మండిపడ్డ మాజీమంత్రి అంబటి రాంబాబు



**అమరావతి,**

పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాలకు జరుగుతున్న ఎన్నికలు ఎప్పుడూ జరగనంత ఘోరంగా జరుగుతున్నాయని వైకాపా నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. 2017లో నంద్యాల కంటే దారుణంగా ఎన్నికలు జరుగుతున్నాయన్నారు.. మంగవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జమ్మలమడుగు, కమలాపురం ప్రాంతాల నుంచి టీడీపీ కార్యకర్తలు క్యూ లైన్లో నిలబడి ఓట్లు వేస్తున్నారని.. దొంగ ఓట్లు- వేసిన వాళ్ళ పేర్లతో సహా మా నేతలు వివరాలు తెలిపారన్నారు.. పోలీస్ యంత్రాంగం వైసీపీ నేతలను బూతుల దగ్గరకు రాకుండా అడ్డుకున్నారు.. మా పార్టీ ఎంపీ అవినాష్ రెడ్డిని అదుపులోకి తీసుకుని ఇష్టానుసారం తిప్పారని మండిపడ్డారు.. ఇవాళ ఖాకీ దుస్తులు వేసుకున్న సంగతి మర్చిపోయి టీడీపీ ఏజెంట్ లా ఎన్నిక జరిపే కార్యక్రమం డీఐజీ కోయా ప్రవీణ్ చేపట్టారని ఆరోపించారు. ఇంత దారుణంగా ఆయన ప్రవర్తిస్తుంటే సమాజం చూస్తూ ఊరుకుంటుందా..? అని ప్రశ్నించారు. పోలీసులు దొంగ ఓట్లు వేసే వాళ్లను అడ్డుకోకుండా వీళ్ళే తీసుకువెళ్లి వేయిస్తున్నారు.. పులివెందుల వైసీపీ కార్యాలయంలో అవినాష్ రెడ్డి కూర్చుంటే స్వయంగా డీఐజీ వెళ్ళారని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు.. మరో డీఎస్పీ నానా దుర్భాషాలు ఆడారని.. కార్యాలయం బయట ఉన్న జనాన్ని చెదరగొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు.. మీరు ఖాకీలు వదిలి పచ్చ చొక్కాలు వేసుకుని తిరిగితే బాగుంటు-ంది.. నేను రాజకీయాల్లోకి వచ్చాక ఇలాంటి రాజకీయాలు చూడలేదని విమర్శించారు.. మీరు తీసుకువచ్చిన సంస్కృతి మిమ్మల్ని, మీ కొడుకును వెంటాడదా..? అని నిలదీశారు. చంద్రబాబు చరిత్ర హీనుడిగా మిగిలిపోతారు.. మీకు ఓటేసిన వాళ్లకు చంద్రబాబు ఎందుకు ఇంత దుర్మార్గంగా వ్యవహరిస్తు న్నారన్న భావన కలగదా..? అన్నారు. పోలీసులే ఎన్నికలు చేసే దుష్ట సంప్రదాయానికి శ్రీకారం చుట్టారన్నారు. సాయంత్రం ఐదు గంటల వరకు వాళ్ళు విచ్చలవిడిగా పోలింగ్ కేంద్రాల్లో అక్రమాలు చేసుకునేందుకు అవినాష్ రెడ్డిని అడ్డుకుంటు-న్నారు.. చంద్రబాబు దగ్గర శెభాష్ అనిపించుకునే ప్రయత్నం చేస్తున్న డీఐజీ కోయా ప్రవీణ్.. దీనికి తప్పనీ సరిగా మూల్యం చెల్లించుకోకతప్పదు.. ప్రశాంతంగా ఎన్నికలు జరుగుతుంటే మా ఓటు మాకు ఇప్పించండి అని జనం ఎందుకు పోలీసుల కాళ్లు పట్టుకుంటున్నారు.. మహిళలు తమ ఓట్ల కోసం ధర్నాలు చేస్తున్నారు.. అక్కడేం జరుగుతుందో రాష్ట్రం మొత్తం చూస్తున్నారు.. జమ్మలమడుగు వైస్ చైర్మన్ వచ్చి దొంగ ఓట్లు- వేసి వెళ్ళారు.. వైసీపీ కార్యకర్తలు బయటకు రాకుండా చేసి పోలీసుల సమక్షంలోనే దొంగ ఓట్లు- వేసుకున్నారని మాజీ మంత్రి అంబటి వ్యాఖ్యానించారు.

# విభజనతో పాటే కాశ్మీర్ చిచ్చు

## నాటి పాలకుల దృష్టి లోపం

## సమర్థ నాయకత్వ లోపంతో సమస్యలు

**న్యూఢిల్లీ,**

బ్రిటిష్ పాలకులు దేశాన్ని విభజించడమే కాకుండా.. అనేక మెలికలు పెట్టి వెళ్లారు. అలాంటి దాంట్లో కాశ్మీర్ సమస్య ఒకటి. నేటికీ అది రావణకాష్టంగా మారడానికి కారణం వారి కుత్సిత రాజకీయ తంత్రమే. వెళుతూవెళుతూ సంస్థానాలను వారి స్వేచ్ఛకు వదిలేసి వెళ్లారు. ఇదే క్రమంలో భారత్ ఆశ్రయం పొంది భారత్‌లో విలీనం కావడానికి కాశ్మీర్ రాజు హరిసింగ్ చేసిన ప్రయత్నాల ను విభజిత పాక్ అడ్డుకుంది. కొంత భాగాన్ని ఆక్రమించడంతో దిక్కులేని స్థితిలో కాశ్మీర్ రాజు భారత్ ఆశ్రయం పొందాడు. అయితే ఆనాటి ప్రధాని నెహ్రూ తాత్సారం, ఉదాసీనత కారణంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్ సమస్య అలాగే ఉండిపోయింది. అలాగే 370 ఆర్టికల్‌తో కొత్త చిచ్చును కూడా నెహ్రూ రాజేశారు. తొలుత కశ్మీర్ రాజు హరిసింగ్ స్వతంత్రంగా ఉంటానని చేసి, పాకిస్థాన్‌తో మమేకం అయ్యేందుకు ప్రయత్నించారు. కానీ వెంటనే తమతో మమేకం కాకపోవడంతో పాకిస్థాన్‌లోని ప్రభుత్వం ఆక్రమిత కశ్మీర్ భాగంలోని గిరిజనులను ఉసిగొలిపితే కశ్మీర్ రాజు హరిసింగ్.. నాటి నెహ్రూ ప్రభుత్వాన్ని శరణు కోరారు. తర్వాత కశ్మీర్ కూడా భారతదేశంలో భూభాగమైనా.. ఆక్రమిత కాశ్మీర్ సమస్యనేటికీ తెగడంలేదు. కాశ్మీర్ రాజు ఒప్పందం మేరకు కాశ్మీర్ యావత్తూ భారత్ భూభాగంగా ఉండాలి. కానీ పాక్ పాలకు తీరు, నాటి భారత్ పాలకుల ముందు చూపు లేకపోవడం కారణంగా నేటికి దానిని రావణ కాష్టంగా మార్చేశాయి. మిలిటెంట్ల చొరబాట్లు, పాక్ సైన్యం అకారణంగా కాల్పులు జరుపడం నిత్యకృత్యంగా మారింది. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలకు దారి తీసింది. మత ఘర్షణల నివారణకే దేశ విభజన వందేండ్ల పోరాటం తర్వాత భారత్ 1947లో వలస పాలకుల నుంచి విముక్తి పొందింది. బ్రిటన్ పార్లమెంట్ స్థానంలో భారత స్వాతంత్ర్య చట్టం అమలులోకి వచ్చింది. ఆగస్టు 15వ తేదీ నుంచి బ్రిటీషువారి పాలన ముగుస్తుందని ఆ చట్టం నిర్దేశించింది. అలాగే దేశాన్ని రెండు సార్వభౌమ దేశాలైన ఐక్య భారత్, అధినివేశ పాకిస్థాన్‌గా విభజించాలని సూచించింది. రెండు దేశాలకు కేటాయించాల్సిన ప్రాంతాల పర్యవేక్షణకు బ్రిటీషు వారు సర్ సిరిల్ రాడ్‌క్లిఫ్‌ను రంగంలోకి దించారు. వృత్తిరీత్యా న్యాయాధికారి రాడ్‌క్లిఫ్‌ను సరిహద్దు కమిషన్‌కు చైర్మన్‌గా నియమించారు. ఒక దేశాన్ని రెండు స్వతంత్ర దేశాలుగా విడగొట్టే గీత గీయడానికి ఈ కమిషన్‌ను నియమించారు. ఢిల్లీ దేశ విభజన అనంతరం దాదాపు 1.5 కోట్ల మంది తమ నివాస ప్రదేశాలను వదిలి రాడ్‌క్లిఫ్ గీతకు అటూ ఇటూ ప్రయాణించారు. వారిలో కొందరు కాలినడకన, మరికొందరు రైళ్లలో, బస్సుల్లో రవాణా వసతి ఏది దొరికితే దానిలో గీత దాటారు. ఈ సందర్భంగా జరిగిన మతోన్మాద మారణకాండలో దాదాపు పదిలక్షల మంది తమ ప్రాణాలు కోల్పోయారు. లక్షల కుటుంబాలు సర్వస్వం కోల్పోయి వీధిన పడ్డాయి. వేల మంది మహిళలపై లైంగిక దాడులు జరిగాయి. దేశవిభజనతో ఒక ప్రాంతం నుంచి మరోప్రాంతానికి తరలివెళ్తున్న నిరాశ్రయులైన జనంతో ఢిల్లీ గుడారాల నగరంగా మారి పోయింది. ఇండ్లను, పుట్టి పెరిగిన ప్రాంతాలను వదిలి, మతకల్లోలాల్లో సర్వం పోగొట్టుకొని శరణార్థులుగా మారారు. పాకిస్థాన్ నుంచి భారత్‌కు వలస వచ్చిన హిందువులు, సిక్కులదీ ఇదే పరిస్థితి. అదే సమయంలో ఢిల్లీ జనాభాలో.. వలస వచ్చిన ప్రజల సంఖ్య దాదాపు మూడోవంతు వరకు చేరుకున్న దంటే.. ఏ స్థాయిలో వలసలు జరిగాయో ఊహించుకోవచ్చు. నిట్టనిలువునా చీలిన పంజాబ్ లోనూ ఇదే పరిస్థితి. పలు కాలేజీలు వలస ప్రజల శిబిరాలుగా మారిపోయాయి. కనీస సౌకర్యాలు లేక, ఆహారం లేక జనం అలమటించిపోయారు. ప్రభుత్వం సరఫరా చేసే రేషన్ ఆహారం రోజుకు ఒక చపాతీకి తగ్గించారు. ఆకలితో అల్లాడి వేల మంది మరణించారు. ఇంతటి దారుణం తరవాత కూడా పాక్ భారత్‌తో యుద్ధం చేసి ఓడిపోయింది ఆనాడే ఆక్రమిత కాశ్మీర్ సంగతి తేల్చి వుంటే ఇవాళ ఈ గతి ఉండేది కాదని చరిత్రకారులు అంటారు.



# రేవంత్‌రెడ్డికి సవాల్‌గా జూబ్లీహిల్స్

## బిసి రిజర్వేషన్లతో పాటు...స్థానిక ఎన్నికలు

## గెలుపు కోసం బిఆర్‌ఎస్, బిజెపిల వ్యూహాలు

**హైదరాబాద్,**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, బిసి రిజర్వేషన్లు, పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్య వంటి సమస్యలు ఇప్పుడు కాంగ్రెస్‌కు సవాల్‌గా మారనున్నాయి. కబుర్లతో కాలక్షేపం చేస్తే ఇవి చుట్టుముట్టుకుంటాయి. సమయం దగ్గర పడుతోంది. వీటిని ఎలా పరిష్కరిస్తారన్నది రేవంత్ సమర్థతపైనే ఆధారపడి ఉంటుంది. దీనికితోడు పార్టీలోఐక్యత అన్నది డొల్లగా మారింది. మంత్రులు ఎవరికి వారు యమునా తీరం అన్న చందంగా ఉంది. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ పెత్తనం కూడా ఎక్కువగా కనిపిస్తోంది. సొంతంగా సమీక్షలు, పాదయాత్రలు చేస్తూ ఆమె పార్టీలో రాజకీయేతర శక్తిగా మారుతున్నారు. జూబ్లీహిల్స ఉప ఎన్నికలో గెవడంతో పాటు, బిసి రిజర్వేషన్లకు అనుగుణంగా స్థానిక ఎన్నికలు నిర్వహించడం ద్వారా పార్టీలో బలిమి చాటుకోవడం ద్వారా సిఎం రేవంత్ తన స్థానాన్ని పదిలలం చేసుకోవాల్సి ఉంటుంది. ఈ ఎన్నిక కాంగ్రెస్ నేతలకన్నా సిఎం రేవంత్‌కు జీవన్మరణ సమస్యగా మారింది. ఇక్కడ ఉనికిని చాటితేనే రేవంత్ నాయకత్వానికి సవాల్ ఉండదు. ఇప్పటికే రేవంత్‌పై ముప్పేట దాడి చేస్తున్న కాంగ్రెస్ నేతలు ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఓడిపోతే బంతాట ఆడు కుంటారు. అలాగే పదిమంది ఎమ్మెల్యలే వ్యవహారంలో తేడావచ్చి ఉప ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీకి మైనస్ కాగలదు. అందుకే సాధారణ ఎన్నికల కన్నా, ఉప ఎన్నికలు, స్థానిక ఎన్నికలు సవాల్‌గా మార నున్నాయి. బిసి రిజర్వేషన్లు ప్రకటించి, కేంద్రానిదే తప్పంటూ బట్టకాల్చి మీదవేసే ప్రయత్నాలు కూడా ఫలించవని తెలుసుకోవాలి. బిజెపి ఈ విషయంలో రేవంత్‌ను చెండాడేందుకు ఇప్పటికే రకరకాలుగా విమర్శలు చేస్తోంది. రిజర్వేషన్ల గండం ఎలా గట్టెక్కుతారన్నది కూడా ఇక్కడ ముఖ్యమే. చావోరేవో తేల్చుకునేందుకు రేవంత్ రెడ్డి సిద్ధం కావాల్సిన తరుణమిది. రానున్న ఎన్నికలో ఎక్కడ ఓటమిపాలైనా రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠకే భంగం వాటిల్లే ప్రమాదం ఉంది. జూబ్లీహిల్స్‌కు సంబంధించి ఓ వైపు అభ్యర్థి ఎంపికకు కసరత్తు చేస్తూనే మరోవైపు కాంగ్రెస్‌కు తిరుగులేదన్న సంకేతాలు పంపేందుకు రేవంత్ ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఇకపోతే జూబ్లీహిల్స్ రాజకీయం క్షేత్రస్థాయికి చేరింది. అన్ని పార్టీలు ఉప ఎన్నికల పోరును కార్యక్షేత్రంలోనే తేల్చుకునేందుకు సమాయత్తమవుతున్నాయి. విపక్ష బిఆర్‌ఎస్ కూడా ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో ఇప్పుడు ఎన్నిక అనివార్యమయ్యింది. అందువల్ల బిఆర్‌ఎస్ ఈ స్థానాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని పోరాడబోతున్నది. కాంగ్రెస్ వైఫల్యాలనే ఎక్కువగా ప్రచారానికి ఉపయోగించుకోనుంది. ఇక్కడ గెలవడం ద్వారా ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్న చందంగా కార్యాచరణ సిద్ధం చేసుకుంటోంది. ఇక్కడ విజయం సాధించి తెలంగాణలో ఇక బిజెపి, కాంగ్రెస్‌లకు స్థానం లేదని నిరూపించాలన్న పట్టుదలతో బిఆర్‌ఎస్ ఉంది. మరోవైపు ఈ ఉపఎన్నికకు అన్ని రాజకీయ పార్టీలు సమాయత్త మవుతున్నాయి. ఇప్పటికే ప్రధాన పార్టీలు వ్యూహరచన లో తలమునకలై ఉన్నాయి. ఎలాగైనా సరే సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోవాలన్న పట్టుదలతో బిఆర్‌ఎస్, ఈ ఎన్నికల్లో గెలిచి సత్తా చాటాలని భాజపా భావిస్తోంది. మరోవైపు అధికార కాంగ్రెస్ పట్టు సాధించేందుకు పావులు కదుపుతోంది. బిఆర్‌ఎస్, కాంగ్రెస్ తమ అభ్యర్థులు ఎవరన్నది బహుశా ఎన్నికల ప్రకటన వచ్చే వరకు నానబెట్టడం ఖాయం.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# బీసీలకు అన్యాయం చేసిందెవరు?

స్థానికసంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుచేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం మాట మార్చింది. గెలిచిన తర్వాత ఒక్కో హామీపై ఒక్కో పేచీ పెడుతూ వస్తున్నది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ హామీల వర్షం కురిపించింది. కులగణన, బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా తాము అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే బీసీ రిజర్వేషన్లు పెంచుతామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ప్రకటించింది.స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బీసీ రిజర్వేషన్లు 23 శాతం నుంచి 42 శాతానికి పెంచుతామని ప్రగల్భాలు పలికింది. రిజర్వేషన్లు 42 శాతానికి పెంచడం వల్ల పంచాయతీలు, మున్సిపాలిటీల్లో కొత్తగా 23,973 మంది బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తామని స్పష్టం చేసింది. అంతేకాదు, బీసీ వర్గాల్లో ఉపకులాల వారీగా వర్గీకరణ చేసి, స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను అమలు చేస్తామని చెప్పింది. అందుకు బీసీ కులగణన చేయాల్సిన అవసరం ఉన్నదని, ఇంటింటా సర్వే చేసి 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నది. ప్రస్తుతం సర్వే పూర్తయినా రిజర్వేషన్లు సాధ్యం కావాలంటే రాజ్యాంగ సవరణ జరగాలి.భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 ఏండ్లు గడిచినా%ొ% అందులో కాంగ్రెస్ పాలించిన దాదాపు 60 ఏండ్లలో పేదల కోసం నిజంగా పనిచేసి ఉంటే, ఇప్పుడు వాళ్లు కష్టపడేవాళ్లా? అప్పుడు చేయనటువంటి బీసీ కులగణన, రిజర్వేషన్లు ఇప్పుడెలా సాధ్యమవుతాయని అందరూ ప్రశ్నిస్తున్నారు. అలాగే ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ 17 ఏండ్లు పాలించినప్పటికీ బీసీ రిజర్వేషన్లు కానీ, బీసీ కులగణన కానీ చేపట్టలేదు. ప్రస్తుతం మాత్రం ఈ ఇరు పార్టీలు బీసీ వాదనను బలంగా వినిపిస్తున్నాయి. దానికి కారణం పెద్ద మొత్తంలో ఉన్న బీసీలను తమ వైపు తిప్పుకునే ప్రయత్నమే. అందుకోసమే ఈ పార్టీలు ప్రత్యక్ష ప్రయోజనాలు, సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నాయి.ఒక్క మాటలో చెప్పాలంటే కాంగ్రెస్, బీజేపీలు బీసీలకు పెద్దగా చేసిందేమీ లేదు. అలా అని ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు కూడా పెద్దగా చేసిందేమీ లేదు. బీసీలకు రాజ్యాంగపరమైన రక్షణ కల్పించి ఉంటే భారతదేశం



అభివృద్ధిలో అమెరికాను దాటేసేది. మొదటి ప్రధాని నెహ్రూ కాకా కాలేల్కర్ కమిషన్ నివేదికను తిరస్కరించారు. మండల్ కమిషన్ నివేదికను కాంగ్రెస్ పార్టీ తొక్కిపెట్టింది అమలు చేయలేదు. భారతదేశానికి 1947లో స్వాతంత్ర్యం వస్తే, 1950లో రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. అప్పటినుంచి వెనుకబడిన తరగతులు (బీసీలు), అధికారికంగా ఇతర వెనుకబడిన తరగతులు (ఓబీసీలు) అని పిలువబడే వారు సామాజిక, ఆర్థిక, రాజకీయరంగాల్లో వ్యవస్థీకృత అన్యాయాలను ఎదుర్కొంటున్నారు. రాజ్యాంగ రక్షణలు, సానుకూల చర్యలు, విధానాలున్నప్పటికీ, విభిన్న కులాల సముదాయాలతో కూడిన బీసీలు ఇప్పటికీ అణచివేతను ఎదుర్కొంటున్నారు. 1980లో మండల్ కమిషన్ నివేదిక ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేయలేదు.కాంగ్రెసేతర ప్రధాని వీపీ సింగ్ వచ్చినప్పుడే కమిషన్ నివేదికను అమలుచేసింది. బీసీల కోసం పనిచేస్తున్న వీపీ సింగ్ ప్రభుత్వాన్ని బీజేపీ కూలగొట్టింది. నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ హయాంలో కూడా బీసీలకు అన్యాయం జరిగింది. బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే దేశం విచ్ఛిన్నమవుతుందని రాజీవ్‌గాంధీ అన్నారు. 2011 కులగణన చేసిన నివేదికను అప్పటి యూపీఏ ప్రభుత్వం బహిర్గతం చేయలేదు. ఆ తర్వాత వచ్చిన బీజేపీ ప్రభుత్వం కూడా నివేదిక బయటపెట్టలేదు. పైగా కులగణన చేయబోమని స్పష్టం చేసింది. రెండు జాతీయ పార్టీలు బీసీలకు తీరని అన్యాయం చేశాయి. గతంలో తమిళనాడు సీఎం జయలలిత భీష్మిస్తేనే అప్పటి పీవీ ప్రభుత్వం దిగొచ్చి తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చారు. మన దేశంలో 1931లో తొలిసారిగా జనాభా గణన ప్రారంభమైంది, ఆ సమయంలో మన దేశానికి అన్ని అధికారాలు లేవు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రతి పదేండ్లకోసారి జనాభా గణన చేపట్టాలని అంగీకరించారు.అయితే, జనాభా లెక్కల ప్రక్రియ కొనసాగుతుండగా కులగణన అంశం చర్చకు రాకపోవడం బాధాకరం. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల జనగణన సేకరణ చేపడుతున్నారు తప్ప, 76 ఏండ్లు గడిచినా నేటికీ బీసీ కులగణన చేపట్టడం లేదు. దీనికి ప్రధాన కారణం అగ్రకులాల ఆధిపత్యం, రిజర్వేషన్ల అమలు, బీసీలలో విభజన పురోగతిని అడ్డుకున్నాయి. రాజకీయ నాయకులు బీసీలను ఓటు బ్యాంకు కోసం వాడుకుంటున్నారు తప్ప అనుకున్న స్థాయిలో న్యాయం జరగడం లేదు. వీరి గణన వివరాలు చేపట్టాలని సుప్రీంకోర్టు, బీసీ కమిషన్ ఎన్నోసార్లు చెప్పినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు జాప్యం చేస్తున్నాయన్నదనేది ఇప్పటికీ అంతుచిక్కని ప్రశ్న. ఓసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లింల జనాభా పెరుగుతుంటే బీసీ జనాభా శాతం మాత్రం తగ్గినట్టు చూపించారు. 2011 తెలంగాణ లెక్కల ప్రకారం రాష్ట్ర జనాభా 3.7 కోట్లుగా ఉంటే, సర్వేలో 3.54 కోట్ల మందిగా లెక్కించారు. 2011 సెన్సస్ ప్రకారం తెలంగాణ యావరేజ్ పాపులేషన్ గ్రోత్ 13.5 శాతం. గత లెక్కల ప్రకారం బీసీ జనాభా సుమారు కోటి 84 లక్షలు, తెలంగాణ యావరేజ్ గ్రోత్ రేటు 13 శాతం. ఆ లెక్కన సుమారుగా 36 లక్షల జనాభా పెరిగి 2 కోట్ల 20 లక్షల బీసీ కుటుంబాల లెక్కలు రావాలి. కానీ, కావాలనే తప్పుడు లెక్కలు చూపించి బీసీ జనాభాను కోటి 64 లక్షలకు తగ్గించి చూపించారు. కొన్ని రాష్ట్రాల్లో బీసీ కులగణనను చేసి రిజర్వేషన్లను అమలుచేస్తున్నాయి. నిన్నటిదాకా రిజర్వేషన్ల పెంపునకు ఎంతవరకైనా వెళ్తామని హడావుడి చేసిన కాంగ్రెస్ పెద్దలు, ఇప్పుడు ఢిల్లీలో ధర్నా లతోనే సరిపుచ్చుకున్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన బీసీ ధర్నాలో సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి నర్మ గర్భ వ్యాఖ్యలు చేశారు. వాటిని లోతుగా పరిశీలిస్తే రిజర్వేషన్ల పెంపు ఇప్పట్లో సాధ్యం కాదనేది స్పష్టమవుతున్నది. ఒకరేమో కేంద్ర ప్రభుత్వాన్ని నిందిస్తే, మరొకరు రాహుల్ గాంధీ ప్రధాని పదవితో బీసీ రిజర్వేషన్లను ముడిపెట్టారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు బీసీ రిజర్వేషన్ల అమలు కోసం పోటీ పడుతున్నాయి. ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ ముందునుంచి బీసీలకు 42 శాతం అమలు చేశాకే స్థానికసంస్థల ఎన్నికకు వెళ్లాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచుతున్నది. కేంద్ర ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.

# లోక్‌సభలో నాలుగు కీలక బిల్లులకు ఆమోదం

## ఐటి, స్పోర్ట్స్ బిల్లులకు సభ మద్దతు

న్యూఢిల్లీ,

:విపక్షాల నుంచి సర్‌పై నిరసనలు గందరగోళం నడుమనే లోక్‌సభలో సోమవారం మొత్తం నాలుగు కీలకమైన బిల్లులు ఆమోదం పొందాయి. రెండు ఆదాయపు పన్ను పన్నుల వసూళ్లకు సంబంధించినవి, మరో రెండు క్రీడావిధానాల సంస్కరణల పరిధిలోకి వచ్చేవి. పన్నుల విధింపు సంబంధిత ఇన్‌కం టాక్స్ (నెంబరు 2) ,పన్నుల విధింపునకు సంబంధించిన టాక్సేషన్ లాస్ (సవరణ) బిల్లు ఇప్పుడు సభామోదం దక్కించుకున్నాయి. సోమవారం ఉదయం సభ ఆరంభం కాగానే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ రెండు బిల్లులను సభలో ప్రవేశపెట్టారు. దేశంలో అమలులో ఉన్న ఆదాయపు పన్ను బిల్లు 1961 నాటి ఆదాయ పన్ను చట్టం నిబంధనలకు అనుగుణంగా ఉంది. ఈ చట్టాన్ని సవరించి , సరైన విధంగా పటిష్టం చేసేందుకు ఈ నూతన ఆదాయపు పన్ను బిల్లు తీసుకువచ్చారు.ఈ బిల్లు పార్లమెంట్ ఆమోదం పొందితే పాత చట్టం స్థానంలో కొత్త చట్టం అమలులోకి వస్తుంది. ఆదాయపు పన్ను చట్టం అంశాలను పరిశీలించేందుకు బిజెపి సీనియర్ ఎంపి బైజ్యనాథ్ పాండా సారథ్యంలో ఏర్పాటు- అయిన సెలెక్ట్ కమిటీ- సిఫార్సులను ఈ బిల్లులో పొందుపర్చారు. ఇక పన్నుల విధింపు సంబంధిత బిల్లు పన్నుల వ్యవస్థీకృత పద్ధతులలో మార్పునకు ఉద్దేశించింది. ఈ క్రమంలో ఈ ఏడాది తీసుకువచ్చిన ఫైనాన్స్



యాక్ట్‌ను కూడా సవరించడం జరుగుతుంది. ఈ ఏడాది ఫిబ్రవరి 13వ తేదీన లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఐటి బిల్లు 2025లో పలు మార్పులు చేర్పులను సెలెక్ట్ కమిటీ- సిఫార్సు చేసింది. ఇవి కూడా ఇప్పటి తాజా బిల్లులో చేరాయి. బీహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ సర్‌పై ప్రతిపక్షాలు సభలో తీవ్రస్థాయిలో నిరసనలు వ్యక్తం చేయడంతో సభా కార్యక్రమాల దశలో గందరగోళం ఏర్పడిన దశలోనే ఈ రెండు బిల్లులు ఆమోదం పొందినట్లు- సభాధ్యక్ష స్థానం నుంచి ప్రకటన వెలువడింది. ప్రతిపక్షాల ప్రాతినిధ్యం అంతకు ముందటి చర్చ ప్రక్రియ లేకుండానే ఈ బిల్లు ఆమోదం పొందింది.క్రీడా విధానానికి సంబంధించిన అత్యంత కీలకమైన నేషనల్ స్పోర్ట్ గవర్నెన్ బిల్లును , నేషనల్ యాంటీ- డోపింగ్ సవరణ బిల్లును సోమవారం లోక్‌సభ ఆమోదించింది. సర్‌పై ప్రతిపక్షాల తీవ్ర నిరసనల నడుమనే ఈ బిల్లులు సభా సమ్మతి దక్కించుకుంది. స్వాతంత్యం÷-ర వచ్చిన తరువాత దేశంలో క్రీడా విధాన సంస్కరణల దిశలో తీసుకువచ్చిన బిల్లు ఇదే అని క్రీడల మంత్రి మనుసుఖ్ మాండవీయ తెలిపారు. క్రీడా రంగంలో ఏకైక సంస్కరణల అడుగు అని స్పందించారు. ఈ రెండు క్రీడా బిల్లులతో జవాబుదారి , సరైన న్యాయం, సుపరిపాలనకు వీలేర్పడుతుంది. క్రీడా సమాఖ్యలు సముచితంగా వ్యవహరించేందుకు వీలేర్పడుతుందని మంత్రి తెలిపారు. బిల్లులు సభలో ప్రవేశపెట్టిన సమయంలో సభలో ప్రతిపక్ష నాయకులు ఎవరూ లేరు. దేశ క్రీడా యవనికలో గణనీయ పరిణామానికి దారితీసే ఈ బిల్లుల దశలో ప్రతిపక్షాలు సభలో లేకపోవడం దురదృష్టకరం అని మంత్రి వ్యాఖ్యానించారు.

# 14న కరీంనగర్‌లో బిసి కదనభేరీ

## బిసిల గొంతు నొక్కేందుకు కాంగ్రెస్ కుట్రఏర్పాట్లను పరిశీలించిన మాజీమంత్రులు

కరీంనగర్,

బిసిల గొంతు నొక్కేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, గంగుల కమలాకర్ ఆరోపించారు. బిసిలకు న్యాయం జరగాలంటే తమిళనాడు తరహాలో పోరాడాలని తాము కాంగ్రెస్‌కు సూచించినట్లు- చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ ఈనెల 14న కరీంనగర్‌లో 'బిసి కదనభేరి' పేరిట భారీ బహిరంగ సభ నిర్వహించనుంది. ఈ సభకు పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. సభకు సంబంధించిన సన్నాహక సమావేశం సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ నేతలు మీడియాతో మాట్లాడారు. మంత్రి తలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ..అధికారంలోకి వస్తే బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని, ఏటా రూ.20 వేల కోట్లు- కేటాయిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిందని తెలిపారు. ఇప్పుడు కేవలం ఓ తీర్మానం చేసి చేతులు దులుపుకుందని విమర్శించారు. కుల గణన, 42 శాతం రిజర్వేషన్ల అంశాలపై లోక్‌సభ ఎన్నికలకు ముందు హడావిడి చేసి ఇప్పుడు ఏమీ చేయడం లేదని ఆరోపించారు. సిఎం రేవంత్ రెడ్డి బిసిల పట్ల చులకనగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. స్థానిక ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహించవద్దని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి, కరీంనగర్ ఎంఎల్ఎ గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఇప్పుడు మోసపూరిత నాటకాలు ఆడుతోందని విమర్శిం చారు. కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో ప్రధానిని, రాష్ట్రపతిని కలిసేందుకు ప్రయత్నించారా? అని ప్రశ్నించారు .వంద మంది ఎంపిలు ఉన్న కాంగ్రెస్ పార్లమెంట్‌లో ఈ అంశంపై ఎందుకు మాట్లాడలేదని నిలదీశారు. బిసిలకు ఆత్మగౌరవ భవనాలు నిర్మించింది, ఆర్‌టిసి ఛైర్మన్‌గా, హైదరాబాద్ మేయర్‌గా బిసిలకే అవకాశం ఇచ్చింది కెసిఆర్ అని గుర్తుచేశారు. మంత్రులుగా కూడా బిసిలకు ఎక్కువ అవకాశాలు ఇచ్చింది గత ప్రభుత్వమేనని చెప్పారు. శాసనమండలిలో పక్ష నేత మధుసూదనచారి మాట్లాడుతూ.. బిసిల గొంతు నొక్కేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఈ అంశాన్ని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌ఓ చేర్చడమే ఏ-కై-క మార్గమని చెప్పారు. మాజీ మంత్రి శ్రీనివా స్ గౌడ్ మాట్లాడుతూ..42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి బిసిల సంఖ్యను తక్కువగా చూపారని విమ ర్శించారు. కేంద్రానికి పంపిన ఆర్డినెన్స్ ముసాయిదాలో రాజకీయ రిజర్వేషన్ల అంశం మా త్రమే ఉందని, విద్య, వైద్యం వంటి ఇతర రంగాలను కావాలనే విస్మరించారని ఆరోపించారు. సమావేశంలోఎంఎల్‌సిలు బండ ప్రకాష్, ఎల్. రమణ, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ భాస్కర్, బిసి కమిషన్ మాజీ వకులాభరణం కష్ణమోహన్, జెడ్‌పి మాజీ ఛైర్‌పర్సన్లు తుల ఉమ, కనుమల్ల విజయ, దావ వసంత, మాజీ ఎంఎల్‌లు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్, ఒడితెల సతీష్ బాబు, విద్యాసాగర్ రావు, కోరుకంటి చందర్, మాజీ ఎంఎల్‌సి నారదాసు లక్ష్మణ్‌రావు, నాయకులు బండ శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల పార్టీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు కరీంనరగర్ జిల్లా కేంద్రంలోని బిసి కదనభేరి సభ స్థలమైన మహాత్మాజ్యోతిబాపులే మైదానాన్ని నేతలు పరిశీలించారు.

# ఉచిత బస్సును కూడా తట్టుకోలేక పోతున్న వైకాపా

## గతంలో ఆర్టీసిని నిర్వీర్యం చేసిన జగన్ ప్రభుత్వం

## ని ఏపీ రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

అమరావతి,

అన్ని ఒడిదొడుకులను ఓర్చుకొని కూటమి ప్రభుత్వం మహిళలకు స్త్రీ శక్తి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నామని ఏపీ రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి వెల్లడించారు. అయితే దీనిని వైకాపా ఓర్చుకోలేకపోతోందన్నారు. మహిళలకు మేలు చేస్తుంటే జగన్ సొంత మీడియా ద్వారా దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం ఆర్టీసీని విచ్ఛిన్నం చేసిందని రాంప్రసాద్‌రెడ్డి మండిపడ్డారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి తల్లికి, చెల్లికి లబ్ధి చేకూరుస్తామన్నారు. పథకం అమలుకు సంబంధించి విధివిధానాలు విడుదలైన సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ సీసీ కెమెరాలు ఏర్పాటు- చేస్తున్నాం. ప్రయాణికుల సౌకర్యవంతమైన ప్రయాణం కోసం సిబ్బందిని పెంచుతున్నాం. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఈ పథకం పూర్తిస్థాయిలో అమలులో ఉంటు-ంది. రాష్ట్రవ్యాప్తంగా పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, మెట్రో, సిటీ- ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సులే 74 శాతం నడుస్తున్నాయి. వాటిలోనే ఎక్కువమంది మహిళలు ప్రయాణిస్తున్నారు. అందుకే ఆ బస్సుల్లోనే ఉచిత ప్రయాణాన్ని అమలు చేసి ఎక్కువ మందికి లబ్ధి చేకూరుస్తున్నాం. నాన్ స్టాప్, సూపర్ లగ్జరీ, ఏసీ తరహా బస్సులు పరిమిత సంఖ్యలోనే ఉన్నాయి. ఆర్టీసీ స్థితిని దృష్టిలో ఉంచుకొని, పథకం దీర్ఘకాలం నిలబడేలా ఆర్థిక సమతుల్యతతో పథకం అమలు చేస్తున్నాం. దీని ద్వారా లక్షలాది మహిళలు ఉద్యోగాలు, విద్య, వైద్య సేవల కోసం ఉచితంగా ప్రయాణించే అవకాశం పొందనున్నారని మంత్రి మండిపల్లి తెలిపారు.

# ఏపీ మెగా డీఎస్సీ తుది ఫలితాలు విడుదల

## అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో వివరాలు

అమరావతి,

ఏపీ మెగా డీఎస్సీ తుది ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు- మెగా డీఎస్సీ కన్వీనర్ ఎం.వి.కృష్ణారెడ్డి ఓ ప్రకటనలో వెల్లడించారు. ఎపిలో ప్రభుత్వం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నియామకానికి మెగా డీఎస్సీ నిర్వహించింది. మొత్తంగా 3,36,307 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ ఏడాది జూన్ 6 నుంచి జులై 2 వరకు 23 రోజుల పాటు- పరీక్షలు నిర్వహించారు. ఏపీతో పాటు- తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒడిశాల్లోనూ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు- చేసి రెండు సెషన్లలో ఈ పరీక్షలను విజయవంతంగా ముగించారు. మెగా డీఎస్సీ పరీక్షలకు 92.90 శాతం మంది హాజరయ్యారు. అభ్యర్థుల నుంచి వచ్చిన అభ్యంతరాలను క్షుణ్ణంగా పరిశీలించి సవరించిన తుది కీ ఆధారంగా నార్మలైజేషన్ ప్రక్రియ ద్వారా రూపొందించిన డీఎస్సీ తుది ఫలితాలను విడుదల చేసినట్లు- మెగా డీఎస్సీ కన్వీనర్ కృష్ణారెడ్డి తెలిపారు. అభ్యర్థులు పాఠశాల విద్యాశాఖ అధికారిక వెబ్‌సైట్ ద్వారా తుది ఫలితాలు, స్కోర్ కార్డులను పొందవచ్చు. టెట్ వివరాలకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే అధికారిక వెబ్‌సైట్‌లో హాల్ టికెట్ నంబర్ ఎంటర్ చేయడం ద్వారా తమకు తామే -టె-ట్ వివరాలు సరిచేసుకోవడానికి అవకాశం ఇవ్వడమైంది. ఈ అవకాశం రెండు రోజులు మాత్రమే ఉంటుందని కృష్ణారెడ్డి తెలిపారు.

అక్షర కలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్




## ఆసియా కప్‌కు కీలక ప్లేయర్లు దూరం

క్రికెట్ అభిమానులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఆసియా కప్ 2025 కోసం భారత జట్టులో ఎవరు ఉంటారనేది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారింది. ఒకపక్క టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ గాయం నుంచి కోలుకుంటున్నారు. ఇప్పుడు టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఫిట్‌నెస్ గురించి ఒక కీలకమైన అప్‌డేట్ వచ్చింది. టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం.. ఆసియా కప్ జట్టు ఎంపికకు ముందు హార్దిక్ పాండ్యా ఫిట్‌నెస్ టెస్టులో పాల్గొనాల్సి ఉంది. ఒకవేళ అతను ఫిట్‌గా లేకపోతే, టీమిండియాకు అది పెద్ద ఎదురుదెబ్బే. భారత వైట్‌బాల్ క్రికెట్ జట్టుకు హార్దిక్ పాండ్యా ఒక స్ట్రాంగ్ ఆల్ రౌండర్. అతను 2024 టీ20 వరల్డ్ కప్, 2025 ఛాంపియన్స్ ట్రోఫీ విజయాల్లో కీలక పాత్ర పోషించాడు.



అయితే, అతని ఫిట్‌నెస్ ఇప్పుడు ఆసియా కప్ 2025కు ముందు ప్రశ్నార్థకంగా మారింది. జూలై మధ్య నుంచి ముంబైలో హార్దిక్ కఠినంగా ప్రాక్టీస్ చేస్తున్నప్పటికీ, ఆసియా కప్ జట్టులో స్థానం దక్కించుకోవాలంటే తప్పనిసరిగా ఫిట్‌నెస్ టెస్ట్ పాస్ అవ్వాలి. హార్దిక్ పాండ్యా కంటే ముందు, మరో స్టార్ ఆటగాడు శ్రేయస్ అయ్యర్ జూలై 28-29 మధ్య ఫిట్‌నెస్ టెస్టులో పాల్గొన్నాడు. అతను ఫిట్‌గా ఉన్నట్లు ప్రకటన వచ్చింది. దీంతో ఆసియా కప్ జట్టులో అతని స్థానం దాదాపు ఖాయం అయినట్లు తెలుస్తోంది. అయ్యర్ కెప్టెన్సీలో కోల్‌కతా నైట్ రైడర్స్ ఐపీఎల్ 2024 టైటిల్




గెలిచింది. అలాగే, ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్‌కు చేర్చాడు. 2023 డిసెంబర్ తర్వాత అయ్యర్ భారత్ తరపున ఒక్క టీ20 మ్యాచ్ కూడా ఆడలేదు. అయితే, ఛాంపియన్స్ ట్రోఫీలో అతను అత్యధికంగా 243 పరుగులు చేసి అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. భారత టీ20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కూడా హెర్నియా సర్జరీ తర్వాత కోలుకుంటున్నారు. ఆసియా కప్‌లో ఆడటంపై ఇంకా స్పష్టత రాలేదు. అయితే, అతను సోషల్ మీడియా పోస్టుల ద్వారా ఆసియా కప్‌లో ఆడేందుకు సిద్ధంగా ఉన్నట్లు సూచనలు ఇచ్చారు. నివేదికల ప్రకారం, సూర్యకుమార్ యాదవ్‌కు నేషనల్ క్రికెట్ అకాడమీలో మరో వారం పాటు ప్రాక్టీస్ చేయాల్సి ఉంది. అక్కడ ఫిజియో, మెడికల్ టీమ్ అతని ఫిట్‌నెస్‌ను పర్యవేక్షిస్తాయి.



## కోహ్లీ, రోహిత్ వన్డేలకు వీడ్కోలు పలుకుతారా?

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ ఆస్ట్రేలియా టూర్ తర్వాత రిటైర్ అవుతారా? ప్రస్తుతం భారత క్రికెట్ అభిమానులు నోట వినిపిస్తున్న మాట ఇది. అక్టోబర్ నెలలో ఆస్ట్రేలియాతో జరిగే 3 %యాణ×% మ్యాచ్‌ల సిరీస్ తరువాత కోహ్లీ, రోహిత్ రిటైర్ అవుతారనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. దేశ వ్యాప్తంగా ఓ రిపోర్ట్ ప్రకారం కోహ్లీ, రోహిత్ శర్మ ఇదే ఏడాది వన్డేల నుంచి సైతం రిటైర్ కానున్నారు. వన్డే ప్రపంచ కప్ వరకు సైతం వారు కొనసాగరు. ఈ మొత్తం వ్యవహారంపై %దీజజ×% స్పందించింది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ %యాణ×% రిటైర్మెంట్ ఊహాగానాలు అంతర్జాతీయంగా వైరల్ అవుతున్నాయి. ఇద్దరు సీనియర్ క్రికెటర్లు ఆస్ట్రేలియా పర్యటన తర్వాత వన్డేలకు కూడా గుడ్ బై చెప్పవచ్చునని దైనిక్ జాగరణ్ నివేదికలో పేర్కొంది. ఇక అది మొదలుకుని గడిచిన 24 గంటల్లో ఈ అంశం హాట్ టాపిక్




అయింది. వీరిద్దరూ ఇప్పటికే %ు%20, టెస్ట్ ఫార్మాట్‌లకు రిటైర్మెంట్ ప్రకటించి కేవలం వన్డేల్లో కొనసాగుతున్నారు. కోహ్లీ, రోహిత్ శర్మలు భారత %యాణ×% జట్టు సెలక్షన్‌కు అందుబాటులో ఉండాలనుకుంటే, దేశవాళీ టోర్నమెంట్ విజయ్ హజారే ట్రోఫీలో ఆడాల్సి ఉంటుందని నివేదిక పేర్కొంది. న్యూస్ ఏజెన్సీ %ూు×% ప్రకారం, %దీజజ×% మేనేజ్‌మెంట్ ప్రస్తుతం విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల భవిష్యత్తు గురించి ఆలోచించడం లేదు. ప్రస్తుతం బీసీసీఐ దృష్టి సెప్టెంబర్‌లో జరిగే ఆసియా కప్ 2025, వచ్చే ఏడాది జరగనున్న %ు%20 ప్రపంచ కప్ నెగ్గడంపై ఉంది. భారత క్రికెట్ కంట్రోల్ బోర్డుకు కోహ్లీ, రోహిత్ రిటైర్మెంట్ పెద్ద ఆందోళన కలిగించే విషయం కాదు. '%దీజజ×% ఎప్పుడూ తొందరపాటు నిర్ణయాలు తీసుకోదు. ముఖ్యంగా రిటైర్ అయ్యే ఆటగాళ్ళు చాలా ఫేమస్ అయినప్పుడు, దేశానికి ఎంతో సేవ చేసిన వారు అయినప్పుడు మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తుంది. అక్టోబర్ 25న సిడ్నీలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లకు రిటైర్మెంట్ మ్యాచ్ ఆఫర్ ఇచ్చారని జరుగుతున్న ప్రచారంలో నిజం లేదు.





ఆటగాళ్ల రిటైర్మెంట్ కావడం, కొత్త ఆటగాళ్లకు అవకాశాలు రావడం నిరంతరం జరిగే ప్రక్రియ. ఏ ఆటగాడు అయినా దేశానికి విజయాలు అందించాలనే లక్ష్యంతో జట్టులో కొనసాగుతారు.' రోహిత్, కోహ్లీ వన్డేలకు రిటైర్మెంట్ వార్తలపై బీసీసీఐ ప్రకారం.. "రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ తీసుకోవాలనుకుంటే, వారు టీ20, టెస్ట్ రిటైర్మెంట్ తీసుకునే ముందు చేసినట్లుగానే %దీజజ×%కి సమాచారం ఇస్తారు. కానీ బోర్డు ప్రస్తుతం వచ్చే ఏడాది జరగనున్న %ు%20 ప్రపంచ కప్, ఈ సెప్టెంబర్‌లో జరనున్న ఆసియా కప్‌లో విజేతగా నిలవడంపై ఫోకస్ చేసింది. బీసీసీఐ ఏ ఆటగాడిని రిటైర్ కావాలని సూచించదు. అది ఆటగాళ్ల వ్యక్తిగత నిర్ణయమే. ప్లేయర్ల ప్రదర్శణ ఆధారంగా ఆటగాళ్లు జట్టులో స్థానం దక్కించుకుంటారు" అని బీసీసీఐ పేర్కొన్నట్లు సమాచారం. అయితే టీమిండియాలో ఆడని సమయంలో ఆటగాళ్లు డొమెస్టిక్ మ్యాచ్‌లు ఆడుతూ ఉండాలని గతంలో బీసీసీఐ చేసిన వ్యాఖ్యలు వీరు పాటించాలా, లేదా అనే దానిపై మాత్రం బోర్డు స్పందించలేదు.

## క్రికెట్ చరిత్రలో చెక్కుచెదరని 5 రికార్డులు

ప్రతి సంవత్సరం క్రికెట్‌లో కొత్త రికార్డులు నమోదవుతూనే ఉంటాయి, కానీ కొన్ని రికార్డులు బద్దలు కొట్టడం దాదాపు అసాధ్యం అని చెప్పవచ్చు. అందులో సచిన్ టెండూల్కర్ 100 సెంచరీల రికార్డు కూడా ఒకటి. కోహ్లీ సచిన్ శత సెంచరీల రికార్డును ఈజీగా బద్దలుకొడతారని అన్నారు. కానీ అంత తేలికకాదని తేలిపోయింది. సర్ డాన్ బ్రాడ్‌మన్ టెస్ట్ క్రికెట్‌లో అద్భుత బ్యాటింగ్ సగటు కలిగి ఉన్నారు. క్రికెట్ దేవుడిగా పేరుగాంచిన భారత మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ తన కెరీర్‌లో 100 సెంచరీలు సాధించాడు. ఇది దాదాపు ప్రతి క్రికెటర్ కలలుగనే రికార్డు.. కానీ ఈ రికార్డ్ బద్దలు కొట్టడం దాదాపు అసాధ్యం. 70, 80 సెంచరీలు చేయడం సాధ్యమే కానీ, వంద శతకాలు అంటే ఆ స్థాయిలో రిటైర్మెంట్ వరకు ఆడక తప్పదు.ఆస్ట్రేలియా




దిగ్గజ బ్యాటర్ సర్ డాన్ బ్రాడ్‌మన్ పేరు మీద ఏ బ్యాట్స్‌మన్ కూడా చేరుకోలేని ఒక రికార్డు ఉంది. బ్రాడ్‌మన్ 52 టెస్ట్ మ్యాచ్‌లలో 99.94 సగటుతో 6996 పరుగులు చేశాడు. 60 సగటు కొనసాగించడమే కష్టమవుతోంది. ఇక 70 అనే బ్యాటింగ్ సగటునే ఊహించలేం.ఒకే వన్డే మ్యాచ్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరు చేసిన రికార్డు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ పేరిట ఉంది. రోహిత్ శర్మ 2014లో శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో 264 పరుగులు సాధించాడు. హిట్ మ్యాన్ రోహిత్ శర్మ చేసిన ఈ రికార్డును కూడా ఎవరైనా బద్దలు కొట్టడం అంత సులభం కాదు. కెరీర్ మొత్తంలో ఓ వన్డేలో ఎవరైనా రోహిత్ చేసిన ఈ స్కోరును దాటినా.. వన్డేల్లో 3 డబుల్ సెంచరీలను చేయడం కూడా దాదాపు అసాధ్యం. ఇంగ్లండ్ ఆఫ్ స్పిన్ బౌలర్ జిమ్ లేకర్ ఒక టెస్ట్ మ్యాచ్ లో ఏకంగా 19 వికెట్లు తీశారు. 1956లో ఒక టెస్ట్‌లో 69 సంవత్సరాల కిందట 19 వికెట్లు తీశాడు. ఈ రికార్డు నేటికీ బద్దలు కాలేదు. ఇది దాదాపు అసాధ్యం అని క్రికెట్ ఫ్యాన్స్ సైతం చెప్పేస్తారు. కానీ ఓ ఇన్నింగ్స్ లో 10 వికెట్లు మాత్రం అనిల్ కుంబ్లే లాంటి బౌలర్ చేసి చూపించాడు. శ్రీలంక గొప్ప బౌలర్ ముత్తయ్య మురళీధరన్ అంతర్జాతీయ క్రికెట్‌లో మేటి బౌలర్. స్పిన్ మాంత్రికుడు ముత్తయ్య మురళీధరన్ అంతర్జాతీయ క్రికెట్‌లో ఏకంగా 1347 వికెట్లు తీశాడు. ఇందులో టెస్టుల్లోనే 800 వికెట్లు, వన్డేల్లో 534 వికెట్లు, టీ20ల్లో 13 వికెట్లు తీశాడు. దిగ్గజ బౌలర్ మురళీధరన్ వికెట్ల రికార్డును బద్దలు కొట్టడం కూడా దాదాపు అసాధ్యం అని చెప్పవచ్చు. దాదాపు 15 ఏళ్లకు పైగా క్రికెట్ ఆడితే.. ఏ గాయాలు లేకుండా అన్ని ఫార్మాట్లలో కొనసాగితే మాత్రం ఈ రికార్డుకు సమీపానికి రావచ్చు.



# సిమ్లా-మనాలికి ప్లాన్ చేస్తున్నారా..?

సంవత్సరానికి వెల్‌కం చెప్పేందుకు అందరూ రెడీ అవుతున్నారు. అయితే, చాలా మంది వినూత్నంగా న్యూ ఇయర్‌ను సెలబ్రేట్ చేసుకోవాలని భావిస్తుంటారు. స్నేహితులు, కుటుంబీకులతో కలిసి పార్టీలు జరుపుకోవడం లేదంటే విహార యాత్రలకు ప్లాన్ చేసుకుంటారు. ఈ క్రమంలో భారత్‌లోని అనేక పర్యాటక ప్రాంతాలను సందర్శించవచ్చు. న్యూ ఇయర్ సందర్భంగా పర్యాటక ప్రాంతాలకు తాకిడి పెరుగుతుంటుంది. ఈ క్రమంలో ఏదైనా పర్యాటక ప్రాంతానికి వెళ్లాలనుకుంటే.. వెళ్లబోయే ప్రాంతానికి సంబంధించిన పూర్తి సమాచారం తెలుసుకొని వెళ్లే సమయంతో పాటు పర్యటనను సాఫీగా సాగేందుకు అవకాశం ఉంటుంది. ఈ న్యూ ఇయర్‌కు హిమాచల్‌ప్రదేశ్‌లోని హిల్ స్టేషన్స్‌ను సందర్శించాలనుకుంటున్నారా..? అక్కడ హోటల్స్ ఎంత ఖర్చవుతుంది ? సందర్శించాల్సిన ప్రాంతాలు ఏమున్నాయ్.. అక్కడి వాతావరణం ఎలా ఉంటుందో తెలుసుకుందాం రండి..!

## నూతన సంవత్సరంలో సిమ్లా-మనాలి పర్యటన..

శీతాకాలం సీజన్‌లో హిల్ స్టేషన్ల అందం మరింత పెరుగుతుంది. హిమాచల్ ప్రదేశ్‌లోని అనేక హిల్ స్టేషన్లలో హిమపాతం కనిపిస్తుంది. మంచుతో కప్పబడిన ప్రాంతాలను చూసేందుకు సుదూర ప్రాంతాల నుంచి పర్యాటకులు తరలివస్తుంటారు. ప్రతి సంవత్సరం నూతన సంవత్సరం సమయంలో సిమ్లా-మనాలిలో పర్యాటకుల సంఖ్య పెరుగుతుంది. ఈ ఏడాది ఒక్క క్రిస్మస్ సందర్భంగా సిమ్లాలో ఒక్కరోజే 13 వేలకుపైగా వాహనాలు వచ్చాయి. ఇందులో 6వేలు సోలన్ నుంచి సిమ్లాకు, దాదాపు 3వేల వాహనాలు సిమ్లా నుంచి సోలాన్‌కు వెళ్లాయి. మనాలిలో సైతం దాదాపు పరిస్థితి ఉన్నది. పర్యాటకులతో కిటకిటలాడుతున్న సిమ్లా, మనాలిలో ట్రాఫిక్ జామ్ సమస్య ఎదురైంది. కొత్త సంవత్సరం సందర్భంగా ట్రాఫిక్ సమస్య ఎదురయ్యే అవకాశం ఉన్నది. వాహనాల్లో వెళ్లాలనుకుంటే మాత్రం వారాంతంలోపే పర్యాటక ప్రాంతాలకు చేరుకోవాలి. ఎక్కువ మంది పర్యాటకులు లేని ప్రదేశాలకు వెళ్తే కొత్త వేడుకలను ఆనందంగా జరుపుకునే వీలుంటుంది.

## సిమ్లా-మనాలి చేరుకోవడం ఎలా?

ఢిల్లీ నుంచి సిమ్లా దాదాపు 343 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఎనిమిది గంటల్లోనే అక్కడికి చేరుకోవచ్చు. రైలులో వెళ్లినట్లయితే కల్కా నుంచి రైలు మారాల్సి ఉంటుంది. రైలు మార్గంలో బరోగ్ సమీపంలో కిలోమీటర్ కంటే ఎక్కువగా విస్తరించి ఉన్న పొడవైన సొరంగం నుంచి అద్భుతమైన దృశ్యాలను వీక్షించేందుకు అవకాశం ఉంటుంది. ఢిల్లీ నుంచి మనాలికి దాదాపు 503 కిలోమీటర్లు. మనాలికి చేరుకునేందుకు 12 గంటల సమయం పడుతుంది. ఢిల్లీ నుంచి అంబాలా క్యాంట్ వరకు రైలు అందుబాటులో ఉంది. అక్కడ నుండి బస్సుల్లో మనాలికి చేరుకోవచ్చు.

## సిమ్లా-మనాలిలో హోటల్ ఛార్జీలు

పర్యాటకుల సంఖ్య పెరగడంతో చాలా వరకు హోటల్స్ న్యూ ఇయర్‌కు ముందుగానే బుకింగ్స్ అవుతున్నాయి. తక్కువ ధరల్లో హోటల్స్ గదులు పొందడం కొంత కష్టంగా మారుతుంది.



శీతాకాలం సీజన్ కావడంతో పర్యాటకులు భారీగా వస్తుండడంతో హోటళ్లలో రూమ్ ధరలు సైతం పెరుగుతున్నాయి. న్యూ ఇయర్‌కు ఏదైనా పర్యాటక ప్రాంతానికి వెళ్లనున్నట్లయితే.. ముందుగా ఆన్‌లైన్ హోటల్ బుకింగ్ చేసుకుంటే బెటర్. తద్వారా అక్కడికి చేరుకున్న రూమ్‌ల కోసం తిరగాల్సిన పని ఉండదు. అదే సమయంలో ఎక్కువ ధర పెట్టాల్సిన అవకాశం రాకుండా ఉంటుంది. న్యూ ఇయర్ సందర్భంగా సిమ్లాలో హోటల్ ఛార్జీ రూ.1,500 కంటే ఎక్కువగానే ఉంటుంది. మనాలిలో ఒకే రోజుకు రూ.1000 వరకు హోటల్ గదులు అందుబాటులో ఉంటాయి. రద్దీ అధికంగా ఉన్న సమయంలో గదుల రేట్లను పెంచే అవకాశాలుంటాయి. ఈ క్రమంలో అడ్వాన్స్‌డ్ బుకింగ్ చేసుకుంటే ఇబ్బందులుండవు.



# భూసార పరీక్షలతో అధిక దిగుబడి

### మట్టి స్వభావం తెలుసుకునేందుకు మంచి అవకాశం
### ఇతర పంటల సాగుకు సమాయత్తమవుతున్న రైతులు
### వ్యవసాయశాఖ డివిజన్ అధికారి సత్యనారాయణ

రాష్ట్రంలో రైతులు వరికి బదులుగా ఇతర పంటలపై దృష్టి సారించాలని ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలు, ప్రచారం చేస్తున్నది. ముఖ్యంగా రైతులు ఆరుతడి పంటలైన కూరగాయలు, పప్పుదినుసులు సాగుచేయాలని ప్రభుత్వం తెలియజేస్తున్నందున ప్రతిరైతు తమ వ్యవసాయ పొలాల్లో అనుకూలంగా పండేపంటల వివరాలు తెలుసుకునేందుకు రైతులు తమ వ్యవసాయ పొలాల్లో మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించుకుని అనుకూలమైన పంటలను సాగుచేసుకున్నట్లయితే అధిక దిగుబడులు సాధించుకునేందుకు అవకాశముందని ప్రతిరైతు భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించుకుంటే ఎంతో మేలని వ్యవసాయ నిపుణులు అంటున్నారు.రైతు తన పొలంలో అధిక దిగుబడి పొందాలన్నా రసాయన ఎరువుల వాడకం తగ్గించాలన్నా ముందుగా భూసార పరీక్షలు చేయించాలి. మట్టి స్వభావం తెలుసుకోవాలన్నా భూమిలో ఎలాంటి పంటలు పండించుకోవాలన్నా ఏయే ఎరువులు ఎంత మోతాదులో వాడాలో తెలుసుకోవాలన్నా పరీక్ష ఫలితాలకు అనుగుణంగా వాడితే రైతుకు పెట్టుబడి తగ్గడమే కాకుండా ఆశించిన దిగుబడులు వచ్చే అవకాశముంది.ప్రస్తుతం పంటల సాగుకోసం తెలంగాణ వ్యాప్తంగా వ్యవసాయ అధికారులు భూసార పరీక్షలు నిర్వహించేందుకు మట్టి నమూనా సేకరిస్తున్నారు. భూసార పరీక్ష వల్ల కలిగే లాభాలను రైతులకు వివరిస్తున్నారు. యాసంగి పంటల సాగు ప్రారంభంకానున్న నేపథ్యంలో భూసార పరీక్షలకు తరుణమిదేనని అధికారులు పేర్కొంటున్నారు. పంటలు సాగుచేసుకునే ప్రతి రైతు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని వ్యవసాయాధికారులు తెలుపుతున్నారు.

## మట్టి నమూనా సేకరించే విధానం..

రైతు తన పొలంలో ఒక ఎకరంలో కనీసం ఆరు నుంచి ఎనిమిది చోట్ల ఆంగ్ల అక్షరం వీ(%ఎ%)ఆకారంలో ఆరు నుంచి ఎనిమిది అంగుళాల లోతు వరకు అంచు మట్టిని తీయాలి. సేకరించిన నమూనాలను బాగా కలిపి శుభ్రమైన గోనె సంచిలో తీసుకోవాలి. ఆ మట్టిని నీడలో పరిచిఆరబెట్టాలి. తర్వాత మట్టిని ఒక పొరగా చేసి నాలుగు భాగాలుగా విభజించాలి. మూలలకు ఎదురుగా ఉన్న మట్టిని తీసుకుని మిగిలిన మట్టిని పారేయాలి. ఇలా కనీసం అరకిలో మట్టి వచ్చే వరకు తీసుకోవాలి.ఇలా తీసుకున్న మట్టిని ఒక ప్లాస్టిక్ సంచిలో వేసి రైతు వివరాల వాటిలో ఉంచాలి. భూసార పరీక్షల కేంద్రానికి వ్యవసాయశాఖ అధికారి ద్వారా పంపించాలి. మట్టిని భూసార పరీక్ష కేంద్రంలో పరీక్ష చేసి మట్టిలో ఉన్న లవణాలు, సేంద్రియ కర్బనాలు, నత్రజని, భాస్వరం పొటాష్ తదితర పోషకాల స్థాయిని అధిక దిగుబడికి వాడాల్సిన ఎరువుల మోతాదును సూచిస్తారు.

## భూసార పరీక్షలతో లాభాలు..

పొలాల్లోని ప్రధాన పోషకాలు, సూక్ష్మ పోషకాల స్థాయిని తెలుసుకోవచ్చు. మట్టి పరీక్షల ఫలితాలతో ఏ పంట వేయాలి. ఏ పంటకు ఏయే ఎరువులు ఏ మోతాదులో వేయాలి. అనే విషయాలు తెలుసుకునే అవకాశం ఉంది.పంట పొలాల్లో చౌడ ఆమ్లస్థాయిని నిర్ధారించి వాటిని తగ్గించేందుకు అవసరమైన యాజమాన్య పద్ధతులు పాటించే అవకాశం ఉంటుంది. రసాయన ఎరువులపై అనవసర ఖర్చును తగ్గించుకునే అవకాశం ఉంటుంది.

## 20 నుంచి 30 రోజుల్లో ఫలితాలు..

భూసార పరీక్షకు సేకరించిన మట్టిని వ్యవసాయాధికారులు పరీక్షా కేంద్రాలకు పంపుతారు. అధికారులు పంపిన తర్వాత ఇరవై నుంచి ముప్పై రోజుల్లో ఫలితాలను ఆన్‌లైన్‌లో అందజేస్తారు. దీంతోపాటు రైతుకు భూసార పరీక్షలకు సంబంధించిన ఆరోగ్యకార్డును అందజేస్తారు. ప్రస్తుతం భూసార పరీక్షల మట్టిని సేకరించి అందిస్తే కనీసం నెలరోజుల వరకు ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుంది. ఏటా సగం రైతులకు సంబంధించిన భూసార పరీక్షలు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే సగం మంది రైతులకు చెందని భూసార పరీక్షలు పూర్తిచేయాలనే లక్ష్యంతో అధికారులు పనిచేస్తున్నారు.

## భూసార పరీక్షలు తప్పనిసరి

రైతులు భూసార పరీక్షలు చేయించుని తమ వ్యవసాయ పొలాల్లో అనుకూలమైన పంటలను సాగుచేసుకునేందుకు వీలుంటుంది. అదేవిధంగా అధిక దిగుబడులు సాధించేందుకు సులువుగా ఉంటుంది. భూ సారాన్ని బట్టి ఎంతమేరకు ఎరువులను వాడవచ్చునేది తెలిస్తుంది. ప్రస్తుతం రైతులు వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు తమ పొలాల్లో ఏయేపంటలు సాగుచేసుకుంటే బాగుంటుందో తెలుసుకునేందుకు భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలి. రైతులు భూసార పరీక్షలు చేయించడం ద్వారా మంచి దిగుబడులు సాధించవచ్చు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక





# డివోర్స్ వేళ హన్సిక ఎమోషనల్ పోస్ట్..


## నెట్టింట మరోసారి హాట్ టాపిక్‌గా మారిన విడాకుల ఇష్యూ

దేశ ముదురు చిత్రంతో తెలుగు ప్రేక్షకుల మనసులు గెలుచుకున్న అందాల ముద్దుగుమ్మ హన్సిక. ఈ అమ్మడు తెలుగులో పలువురు స్టార్ హీరోలతో కలిసి నటించింది. హిందీతో పాటు ఇతర భాషలలోను పలు సినిమాలు చేసింది. మంచి టాలెంట్ ఉన్న హన్సికకి ఇటీవల సినిమా అవకాశాలు తగ్గాయి. అయితే 2022 డిసెంబర్‌లో హన్సిక తన బాయ్ ఫ్రెండ్ సోహైల్‌ని వివాహం చేసుకొని వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టింది. హన్సిక స్నేహితురాలితో సొహైల్ కు గతంలో వివాహం అయిన, ఆమెకి విడాకులు ఇచ్చి హన్సికని పెళ్లి చేసుకున్నాడు.కొద్ది రోజులుగా హన్సిక, సొహైల్ కూడా విడిపోతున్నారని ప్రచారం జరుగుతోంది. కొన్నాళ్లుగా వీరు విడివిడిగా ఉంటున్నారని నెట్టింట వార్తలు వస్తున్నాయి. సోహల్‌ది పెద్ద కుటుంబం కాగా, వారితో హన్సిక కలవలేకపోవడం వల్లే మనస్పర్థలు వచ్చాయని, అందుకే నటి ప్రస్తుతం తల్లి దగ్గరే ఉంటోందని టాక్ నడుస్తుంది. మరోవైపు హన్సిక తన సోషల్ మీడియాలో పెళ్లి ఫోటోలు అన్ని డిలీట్ చేయడంతో ఈ ప్రచారం నిజమేనని కొందరు భావిస్తున్నారు. ఇందులో ఎంత నిజముందో తెలియాలంటే హన్సిక లేదా సొహైల్ లేకుంటే వారి కుటుంబ సభ్యుల్లో ఎవరో ఒకరు స్పందిస్తే కాని క్లారిటీ రాదు.

# నాకంటూ ఓ చరిత్ర ఉంది


రవితేజ నటిస్తున్న కమర్షియల్ ఎంటైర్టైనర్ ‘మాస్ జాతర’. ఇది రవితేజ నటిస్తున్న 75వ చిత్రం కావడం విశేషం. శ్రీలీల కథానాయిక. రచయిత భాను భోగవరపు దర్శకునిగా పరిచయం అవుతున్న ఈ చిత్రానికి సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మాతలు. ఈ నెల 27న సినిమా విడుదలకానుంది. ఇప్పటివరకూ విడుదలైన ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాలు పెంచాయని మేకర్స్ చెబుతున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్‌ని మేకర్స్ విడుదల చేశారు. రవితేజ నుంచి ఆడియన్స్ ఆశించే అన్ని అంశాలూ ‘మాస్ జాతర’లో ఉన్నట్టు టీజర్ చెబుతున్నది. టీజర్‌లో రవితేజ వింటేజ్ ఎనర్జీతో కనిపిస్తున్నారు. రవితేజ శైలి యాక్షన్‌తో నిండిన ఫుల్ మీల్స్ మాస్ ఎంటైర్టైనర్ ఇదని, మాస్ అంశాలతోపాటు వినోదాన్ని మేళవిస్తూ దర్శకుడు భాను భోగవరపు ఈ సినిమాను మలిచారని మేకర్స్ చెబుతున్నారు.





# ఆర్గానిక్ ప్రేమకథ

నటి మధుశాలిని సమర్పకురాలిగా రూపొందిన రూరల్ లవ్‌స్టోరీ ‘కన్యాకుమారి’. ‘అన్ ఆర్గానిక్ ప్రేమకథ’ అనేది ఉపశీర్షిక. గీత్ సైనీ, శ్రీచరణ్ రాచకొండ జంటగా నటించారు. సృజన్ అట్టాడ స్వీయ దర్శకత్వంలో ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ నెల 27న వినాయచవితి కానుకగా సినిమా విడుదలకానుంది. ఈ సందర్భంగా సోమవారం రిలీజ్ డేట్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. సీతాకోకచిలుక రెక్కలను చేతులకు అలంకరించుకున్న కథానాయికను, ఆమెను ప్రేమగా ఎత్తుకున్న కథానాయకుడ్ని ఈ పోస్టర్‌లో చూడొచ్చు. శ్రీకాకుళం నేపథ్యంలో సాగే ఈ రూరల్ ప్రేమకథకు కెమెరా: శివ గాజుల, హరిచరణ్.కె, సంగీతం: రవి నిడమర్తి, నిర్మాణం: రాడికల్ పిక్చర్స్.



# ఎన్ని ఫ్లాపులొచ్చినా సరే..

అగ్ర కథానాయిక పూజాహెగ్డే తన సినీ ప్రయాణంలో విచిత్రమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నది. భారీ సినిమాల్లో అవకాశాలొస్తున్నా..విజయాలు వరించకపోవడం ఈ మంగళూరు సుందరిని కలవరపెడుతున్నది. ఎలాగైనా ఓ భారీ హిట్‌తో పరాజయాలపరంపరకు బ్రేక్ వేయాలనే కృతనిశ్చయంతో ఉంది. వరుస ఫ్లాపులొచ్చినా ఆఫర్ల పరంగా తనకు ఢోకాలేదని ధీమా వ్యక్తం చేస్తున్నది. ఈ నేపథ్యంలో తెలుగులో ఈ భామ మరో పెద్ద ప్రాజెక్ట్‌లో నాయికగా ఎంపికైనట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే.. నితిన్ హీరోగా విక్రమ్ కుమార్ దర్శకత్వంలో ఓ స్పోర్ట్స్ డ్రామాకు సన్నాహాలు జరుగుతున్నాయి.వీరిద్దరి కాంబినేషన్‌లో ‘ఇష్క్’ వంటి బ్లాక్‌బస్టర్ హిట్ రావడంతో..తాజా సినిమాపై అందరిలో ఆసక్తిపెరిగింది. నితిన్ హార్స్ రైడర్‌గా కనిపించే ఈ చిత్రానికి ‘స్వారీ’ అనే పేరు పరిశీలనలో ఉన్నట్లు తెలిసింది. ఈ చిత్రంలో కథానాయికగా పూజాహెగ్డే దాదాపుగా ఖరారైందని టాక్. నితిన్‌తో ఈ భామ నటించడం ఇదే తొలిసారి కావడం విశేషం. ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ జరుపుకుంటున్న ఈ చిత్రం త్వరలో సెట్స్‌మీదకు వెళ్లనుంది. స్వీయ నిర్మాణ సంస్థ శ్రేష్ఠ్‌మూవీస్ బ్యానర్‌లో నితిన్ ఈ సినిమా చేయబోతున్నారు.





# వాళ్లు నాకు సెట్ కారని అర్థమైంది

ఇటీవల ఓ ప్రెస్‌మీట్లో పెళ్లి గురించి ఓ జర్నలిస్ట్ అడిగితే.. సర్కాస్టిగ్గా సమాధానమిచ్చిన జాతీయ ఉత్తమనటి నిత్యామీనన్.. రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో తాను పెళ్లికి దూరంగా ఉండటానికి అసలైన కారణం ఏంటో తెలియజేసింది. ఆమె మాట్లాడుతూ ‘పెళ్లి చేసుకునేందుకు ఇప్పటికి నాలుగు సార్లు సిద్ధపడ్డా. జీవితభాగస్వామి కావాల్సిన వ్యక్తి గురించి పూర్తిగా తెలీకుండా తాళి కట్టించుకోవడం నాకిష్టం ఉండదు. అందుకే.. పెళ్లికి సిద్ధపడ్డ నాలుగు పర్యాయాలూ, సదరు వ్యక్తి గురించి తెలుసుకునేందుకు ప్రయత్నించా. మాటల్ని బట్టి ఎదుటివారి గుణగుణాలను నేను అంచనా వేయగలను. ఆ విధంగా చూసిన నలుగురూ నాకు సెట్ కారని అర్థమైంది. దీనికి తోడు రెండుసార్లు ప్రేమలోనూ విఫలమయ్యా. విఫలమైన ప్రతిసారీ మళ్లీ ప్రేమను పొందాలనుకోవడం సబబు కాదు. అందుకే సింగిల్‌గా ఉండిపోయా. అయినా.. ఇది బావుందికదా..’ అంటూ అందంగా నవ్వేశారు నిత్యామీనన్. ఇప్పటికి తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో కలిపి 60 సినిమాలను పూర్తి చేసిన నిత్యా..

రాష్ట్రవ్యాప్తంగా రాబోయే 72 గంటల్లో అత్యధిక వర్షపాతం కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అన్ని జిల్లాల యంత్రంగాలు అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు.






**సూర్యాపేట,అక్షర కలం /ప్రతినిధి:**

మంగళవారం ఆయన హైదరాబాదు లోని కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులతో భారీ వర్షాల సూచన నేపథ్యంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు . రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల అధికారులు, సిబ్బంది ప్రజలు రానున్న 72 గంటలు అప్రమత్తంగా ఉండాలని, భారీ వర్షాల కారణంగా ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరగడానికి వీలు లేదని చెప్పారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బందికి తక్షణమే సెలవులన్నింటిని రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు. వర్షాల సందర్భంగా తక్షణ సమాచారం కోసం అన్ని జిల్లా కేంద్రాలలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయాలని, హెల్ప్ లైన్ ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ను ముందే గుర్తించి అక్కడి నుండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అవసరమైనచోట సహాయక శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలు తాగునీరు, వసతి, భోజనానికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని కంట్రోల్ రూమ్ లను అప్రమత్తం చేసి 24 గంటలు పని చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్లు విపత్తు పరిస్థితులలో వారి వద్ద ఉండే విపత్తు నిర్వహణ నిధులను వినియోగించాలని, ప్రజలకు సహాయం చేయడానికి వెనకాడవద్దని అన్నారు. భారీ వర్షాల కారణంగా ఎక్కడైనా విద్యుత్తు అంతరాయం ఏర్పడినా, ట్రాన్స్ఫార్మర్స్, లైన్లు పనిచేయకపోయినా తక్షణమే పునరుద్ధరించేలా మొబైల్ ట్రాన్స్ఫార్మర్లు, జనరేటర్లు సిద్ధంగా ఉంచాలన్నారు. తాగునీటికి ఇబ్బంది లేకుండా తాగునీటి శాఖ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అత్యధిక వర్షపాతం కురిసేందుకు ఆస్కారం ఉన్న ప్రాంతాలను ఆయా జిల్లా కలెక్టర్లు ముందే గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విపత్తు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకుగాను ఆ జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ ఎలాంటి అత్యవసర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు మందులు, చికిత్సలు అందించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ట్రాఫిక్ జామ్ వల్ల ప్రజలు ఇబ్బంది పడకుండా పోలీస్ క్షేత్రస్థాయిలో పనిచేయాలని చెప్పారు. ఎప్పటికప్పుడు ప్రజలకు ఎఫ్ఎం రేడియో ద్వారా అలెర్ట్ లు ఇవ్వాలని, టీవీ, మీడియా ద్వారా సమన్వయం చేసుకోవాలన్నారు. ఎవరైనా ప్రజలను భయపెట్టే తప్పుడు వార్తలు రాస్తే తగు చర్య తీసుకునే విధంగా ఉండాలని, అంతేకాక సరైన సమాచారం ఎప్పటికప్పుడు మీడియాకు అందించేలా చూడాలని సమాచార శాఖను ఆదేశించారు .నీటిపారుదల శాఖ ఆయా ప్రాజెక్టుల వద్ద ఇరిగేషన్ ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో సమాచారం ఇవ్వాలన్నారు. సాధ్యమైనంతవరకు ప్రజలు భారీ వర్షాలలో ఇండ్ల నుండి బయటికి రాకుండా ఉండాలని కోరారు. అవసరమైతే పాఠశాలలు, కళాశాలలు విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించే విధంగా విద్యాశాఖ తగు నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ఐటీ ఉద్యోగులు ఇళ్ల నుండే పని చేసే విధంగా చూడాలన్నారు. ఎన్డీఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలతో సమన్వయం చేసుకోవాలని అన్ని శాఖలు కలిసికట్టుగా పనిచేసి విపత్తును ఎదుర్కోవాలని సూచించారు. అవసరమైన చోట ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఎయిర్ లిఫ్టింగ్ కు సిద్ధం చేసుకోవాలన్నారు. అన్ని జిల్లాలలో టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ రహదారుల కాజ్ వే ల వద్ద ప్రమాదాలు జరగకుండా హోంగార్డులను ,బారికేడ్లను ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు .పొంగి ప్రవహించే వాగులు, వంకలు, లో లెవెల్ బ్రిడ్జిల వద్ద ఎవరు దాటే ప్రయత్నం చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. తెగడానికి ఆస్కారం ఉన్న చెరువులు, కుంటల ను ముందే గుర్తించి తక్షణమే వాటిని పటిష్టం చేయాలని తెలిపారు. కుండపోతగా కురిసే వర్షాన్ని సైతం తట్టుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు రానున్న 48 గంటలు, 72 గంటలు, అలాగే ఈ నెల 18వ తేదీ వరకు వివిధ జిల్లాల్లో కురిసేందుకు అవకాశం ఉన్న వర్షపాతం, వాతావరణ శాఖ హెచ్చరికలను వివరించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సీనియర్ ఐఏఎస్ అధికారులు, డిజిపి జితేందర్, తదితరులు మాట్లాడారు. సూర్యాపేట జిల్లా నుండి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ కే. నరసింహ, అదనపు కలెక్టర్ పి. రాంబాబు , సంబంధిత శాఖల జిల్లా అధికారులు ,తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు .

# -డ్రోన్ల వినియోగంలో మాజీ సైనికుల సేవలు

**మరోసారి సమాజానికి సేవలు అందించే అవకాశం**

**హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్**

**విజయవాడ,**

సైనికోద్యోగులకు డ్రోన్ల వినియోగంతో మరోసారి దేశానికి, సమాజానికి సేవలు అందించే అవకాశం వచ్చిందని, దాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్ తెలిపారు. మంగళవారం రాష్ట్ర సైనిక వెల్ఫేర్ డిపార్ట్ మెంట్, కోరమాండల్ ఇంటర్నేషనల్ మరియు దక్ష డ్రోన్స్ ఆధ్వర్యంలో హోటల్ మినర్వాలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్ హాజరయ్యారు. ఈ సందర్భంగాకుమార్ విశ్వజీత్ మాట్లాడుతూ దేశానికి సేవలు అందించిన మాజీ సైనికోద్యోగులు డ్రోన్ల వినియోగంతో మరోసారి సమాజానికి సేవలు అందించే అవకాశం వచ్చిందన్నారు. దీని ద్వారా వాళ్లు ఉపాధి పొందుతూ కొద్దిమందికి స్వయం ఉపాధి అవకాశాలను కూడా కల్పించ వచ్చాన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో సైనిక్ వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ ఎంతో ప్రాముఖ్యం కలిగి ఉందని, మాజీ సైనికోద్యోగులకు ఎంతో సేవలు అందిస్తుందన్నారు. అంతేకాకుండా వారికి ఇంకా ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనాఉందన్నారు. దేశ రక్షణకు పాటు-పడిన వారికి ఎన్ని అవకాశాలు కల్పించినా తక్కువేనన్నారు. డ్రోన్ల వినియోగంలో కోరమాండల్ కల్పిస్తున్న అవకాశాలను వారు ఉపయోగించుకోవాలని, ఇది ఆరంభం మాత్రమేనన్నారు. కోరమాండల్ కంపెనీ, మాజీ సైనికోద్యోగులు ఇద్దరూ దీన్ని ఉపయోగించుకొని ముందుకు వెళ్లాలన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయాధారిత రాష్ట్రమని రైతులు ఎరువులు, పురుగు మందుల వినియోగానికి డ్రోన్ల ద్వారా స్ప్రే చేయడంతో తక్కువ సమయంలో పని పూర్తి చేయవచ్చన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఇప్పుడిప్పుడే రాష్ట్రాన్ని వివిధ రంగాల్లో పునర్ నిర్మిస్తున్నామన్నారు. డ్రోన్ల వినియోగంతో అటు- కంపెనీకి, ఇటు- మాజీ సైనికోద్యోగులకు కూడా మంచి జరుగుతుందన్నారు.రాష్ట్ర సైనిక వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ డైరెక్టర్ బ్రిగేడియర్ వెంకటరెడ్డి మాట్లాడుతూ అతి త్వరలోనే సైనిక వెల్ఫేర్ డిపార్ట్ మెంటు-లో ఖాళీలను భర్తీ చేయనున్నారన్నారు. మన డిపార్ట్ మెంట్ కు సంబంధించిన విషయాలు హోమ్ శాఖకు వెళ్లిన వెంటనే హోంశాఖ కార్యదర్శి స్పందిస్తూ పూర్తి చేస్తున్నారన్నారు. మాజీ సైనికోద్యోగులు పిల్లలను పోషించే సమయంలో పెన్షన్ పై జీవితాన్ని నెట్టు-కొస్తున్నారని, ఎక్కువ మంది 35 సంవత్సరాల వయస్సుకే దేశం కోసం సర్వీసు నుంచి డిశ్చార్జి చేస్తున్నారన్నారు.

# పక్కాగా ఉచిత బస్సు ప్రయాణ పథకం


**ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు**

**స్త్రీశక్తి సన్నద్ధతపై చంద్రబాబు నాయుడు సమీక్ష**



**అమరావతి,**

రాష్ట్రంలోని మహిళలు అందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్ట్ 15 నుంచి ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకం స్త్రీశక్తి' సన్నద్ధతపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం సచివాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సమీక్షలో సీఎం అధికారులను ఆదేశించారు. అధిక రద్దీకి అవకాశం ఉండటంతో ట్రాఫిక్ నిర్వహణ సమర్థంగా చేయాలని, అందుకు తగ్గట్టు- సామర్థం పెంచుకోవాలని, భద్రత కూడా ముఖ్యమని స్పష్టం చేశారు. ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని... ఎక్కడా ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని సూచించారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణం అమలుకు సంబంధించి ప్రయాణికుల నుంచి ఎప్పటికప్పుడు ఫీడ్ బ్యాక్ తీసుకుని, దానికి అనుగుణంగా పథకాన్ని మరింత మెరుగ్గా అమలు పరచాలని సీఎం నిర్దేశించారు. సర్వీస్ ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా సేవలు అందించేలా చూడాలన్నారు. ఈపోస్ మిషన్లకు జీపీఎస్ తప్పనిసరిగా ఎనేబుల్ చేసి ట్రాక్ చేయడం ద్వారా ప్రయాణికులకు సమాచారాన్ని అందించాలి. ఆర్టీజీఎస్తో అనుసంధానమై పనిచేయాలి. సమస్యలు ఎక్కడైనా ఉత్పన్నమైతే వాటిని వెంటనే పరిష్కరించేలా వ్యవస్థ సిద్ధంగా ఉండాలి. బస్ స్టేషన్లు అత్యంత పరిశుభ్రంగా ఉండాలి. ఎప్పటికప్పుడు చెత్త తొలగించాలి. టాయిలెట్లను ప్రతి 2 గంటలకు ఒకసారి శుభ్రపరచాలి. దీనిపై ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలి. ప్రయాణికులు ఎక్కడా అసౌకర్యానికి గురి కాకూడదు. అన్ని బస్ స్టేషన్లలో తాగునీటి కోసం ఆర్వో ఎ÷-లాంట్లు- ఏర్పాటు- చేయాలి. రూ.30 కోట్లతో చేపట్టిన బస్ స్టేషన్ల మరమ్మతులు, పెయింటింగ్ పనులు ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి కావాలి. అవసరమైన చోట్ల కొత్తగా ఫ్యాన్లు, చైర్లు ఏర్పాటు- చేయాలి. ప్యాసింజర్లకు సహకరించేలా 24 గంటలు ఆర్టీసీ సిబ్బంది బస్ స్టేషన్లో అందుబాటు-లో ఉండాలి. రద్దీకి అనుగుణంగా బస్సు సర్వీసులు అదనంగా నడపాల్సి వస్తుండటంతో బస్సులు ఎక్కడా బ్రేక్ డౌన్ కాకుండా చర్యలు తీసుకున్నామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ- ఆర్డనరీ, ఎక్స్ప్రెస్, మెట్రో ఎక్స్ప్రెస్ బస్సులలో మహిళలు రాష్ట్రమంతా ప్రయాణించవచ్చని వివరించారు. వీరికి జీరో ఫేర్ టిక్కెట్ కోసం ఈపోస్ మిషన్లలో సాఫ్ట్వేర్ ఆగస్ట్ 14కల్లా అప్డేట్ చేస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి సిబ్బందికి శిక్షణ కూడా పూర్తయ్యిందని వెల్లడించారు. స్త్రీశక్తి పథకాన్ని ముఖ్యమంత్రి ఈనెల 15న మధ్యాహ్నం విజయవాడలోని పండిట్ నెహ్రూ బస్ స్టేషన్లో ప్రారంభిస్తారు. మరోవైపు సమీక్షలో ముఖ్యమంత్రి రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లకు అందించే సాయంపైనా అధికారులతో చర్చించారు. ఆటో డ్రైవర్లకు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలతో కలిపి... కొత్త పథకం రూపొందించేందుకు సమగ్రంగా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు.



# స్వాతంత్య్రోద్యమంలో ఉర్దూ పాత్రపై వ్యాసరచన

**మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఫరూక్ వెల్లడి**




**అమరావతి,**

స్వాతంత్య్రోద్యమంలో ఉర్దూ పాత్ర అనే అంశంపై రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఉర్దూ పాఠశాలల్లో వ్యాస రచన, వక్తృత్వ పోటీలను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ- సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఆగస్టు 15వ తేదీ 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉర్దూ మాధ్యమ పాఠశాలల్లో 10వ తరగతి చదివే విద్యార్థులకు పోటీలను నిర్వహిస్తున్నట్లు- మంగళవారం అమరావతి లో విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి పేర్కొన్నారు. ఏపీ ఉర్దూ అకాడమీ నేతృత్వంలో రాష్ట్ర మైనారిటీ- సంక్షేమ శాఖ, విద్యా శాఖల సంయుక్త నిర్వహణలో భారత స్వాతంత్ర పోరాటంలో ఉర్దూ భాష పాత్ర అంశంపై పోటీ-లను 13,14 వ తేదీలలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు- పూర్తి చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఆయా జిల్లాల మైనారిటీ- సంక్షేమ శాఖ అధికారులను నోడల్ అధికారులుగా నియమించి పర్యవేక్షణకు ఏర్పాట్లు- చేశామన్నారు. రాష్ట్ర రెండవ అధికారిక




భాష ఉర్దూను ప్రోత్సహించడానికి, అభివృద్ధి చేయడానికి మైనారిటీ- సంక్షేమ శాఖ అమలు చేస్తున్న కార్యాచరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు- తెలిపారు. వ్యాసరచన, వక్తృత్వ పోటీ-ల నిర్వహణతో భాష అభివృద్ధి చెందడమే కాకుండా, ఉర్దూ మాధ్యమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులలో దేశభక్తి భావాలు కూడా పెంపొందుతాయని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.కుల, మత, ప్రాంతీయ, భాషా భేదాలకు అతీతంగా నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛను స్వాతంత్రోద్యమంలో భారతీయుల ఐక్యతతో కూడిన పోరాటాలే మనందరికీ స్వతంత్ర ఫలాలను అందించాయన్నారు. ఆనాటి స్వాతంత్ర ఉద్యమంలో ఉర్దూ భాష పాత్ర పై వ్యాసరచన, వక్తృత్వపోటీ-లలో పాల్గొని అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు- మొదటి, రెండవ, మూడవ బహుమతులను ప్రదానం చేయడం జరుగుతుందని మైనారిటీ- శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు

# శిక్షాకాలం పూర్తయిన వారిని వెంటనే విడుదల చేయాలి

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీం ఆదేశం**

**సుఖ్‌దేవ్ పహిల్వాన్ కేసు విచారణలో కీలక వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ,**

నిర్ణీత శిక్ష పూర్తి చేసుకొని మరే ఇతర కేసులో దోషిగా లేదా నిందితులుగాలేని ఖైదీలను తక్షణమే విడుదల చేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను సుప్రీం ఆదేశించింది. శిక్షాకాలం పూర్తి చేసుకున్న ఖైదీలు ఇంకా జైల్లోనే ఉండటంపై ఆందోళన సుప్రీం కోర్టు వ్యక్తం చేసింది.. వివిధ కేసుల్లో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు సంబంధించి భారత సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. 2002లో దిల్లీలో నితీశ్ కటారా అనే వ్యాపారవేత్త హత్య కేసులో దోషిగా తేలిన సుఖ్‌దేవ్ పహిల్వాన్ శిక్షాకాలం పూర్తయినందున అతడిని విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఇదే వైఖరి కొనసాగితే దోషి జైల్లోనే మరణిస్తాడని జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం అభిప్రాయపడింది. ఈ సందర్భంగా పహిల్వాన్‌ను ఇంకా జైల్లోనే ఉంచడంపై ప్రశ్నించిన ధర్మాసనం.. ఆయనతో సహా నిర్ణీత జైలు శిక్ష పూర్తయిన దోషులను తక్షణమే విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేసింది. గడువుకు మించి ఇంకా ఎవరైనా దోషులు లేదా నిందితులు జైల్లోనే ఉన్నారా? అనే విషయాన్ని తెలుసుకోవాలని, తాజా తీర్పు కాపీలను అన్ని రాష్ట్రాల హోంశాఖ కార్యదర్శులకు పంపించాలని రిజిస్ట్రీని ఆదేశించింది. దిల్లీలో 2002లో చోటుచేసుకున్న ఓ పరువుహత్య అప్పట్లో సంచలనం రేపింది. నితీశ్ కటారాను పెళ్లి మండపం నుంచే కిడ్నాప్ చేసిన సుఖ్‌దేవ్ పహిల్వాన్ బృందం అతడిని హత్య చేశారు. ఈ కేసులో సుఖ్‌దేవ్‌కు జీవితఖైదు పడింది. 2015లో ఈ కేసును విచారించిన దిల్లీ హైకోర్టు.. శిక్ష తగ్గింపు లేకుండా 20 ఏళ్లపాటు- జైల్లోనే ఉండాలని ఆదేశించింది. ఈ ఏడాది మార్చితో శిక్షాకాలం పూర్తికావడంతో తనను విడుదల చేయాలంటూ సుఖ్‌దేవ్ సుప్రీంను ఆశ్రయించాడు. విచారించిన సుప్రీం ధర్మాసనం సుఖ్‌దేవ్ పహిల్వాన్ అలియాస్ సుఖ్‌దేవ్ యాదవ్‌ను విడుదల చేయాలని జులై 29నే ఆదేశించింది. అయితే, అతడి ప్రవర్తనను విశ్లేషించిన శిక్షా సమీక్ష బోర్డు విడుదల చేసేందుకు నిరాకరించింది. తాజాగా దీనిపై సర్వోన్నత న్యాయస్థానం అసంతృప్తి వ్యక్తం చేసింది. 20ఏళ్ల పూర్తయినందున పహిల్వాన్ విడుదల సాధ్యం కాదని, శిక్ష తగ్గించాలన్న అభ్యర్థనను ప్రభుత్వం అనుమతించినప్పుడే జైలు నుంచి బయటకు రాగలడని దిల్లీ ప్రభుత్వం చేసిన వాదనలను ధర్మాసనం తోసిపుచ్చింది.

# విద్యార్థుల మధ్య గ్యాంగ్ వార్

**కేసు నమోదు చేసిన పోలీసుల దర్యాప్తు**

హైదరాబాద్,

ఎల్బీనగర్‌లో విద్యార్థి గ్రూపుల మధ్య జరిగిన గ్యాంగ్ వార్ ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విద్యార్థులు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నట్లుగా సిసి కెమెరాల్లో నమోదు అయ్యింది. శుక్రవారం ఈ ఘటన జరగగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కొట్టుకున్న విద్యార్థులంతా అవినాష్ కాలేజీ వారుగా తెలుస్తోంది. ఒక గ్యాంగ్‌పై మరో గ్యాంగ్ దాడి చేసుకున్న దృశ్యాలు సీసీ ఫుటేజ్‌లో రికార్డ్ అయ్యాయి. గ్యాంగ్ వార్‌పై ఎల్బీనగర్ పోలీసులు కేసులు నమోదు చేశారు. మొత్తం 15మందిపై ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. విద్యార్థుల మధ్య వాగ్వాదం జరగడానికి గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ విషయంపై కాలేజీ నిర్వాహకులను పోలీసులు ప్రశ్నిస్తున్నారు. విద్యార్థులు ఘర్షణ పడుతుంటే కాలేజీ నిర్వాహకులు ఏం చేస్తున్నారని పోలీసులు ప్రశ్నించారు. అయితే ఘర్షణలో పలువురు విద్యార్థులకు గాయాలైనట్లు సమాచారం. ఈ విషయాన్ని తల్లిదండ్రులకు పోలీసులు చెప్పారు. అయితే, కాలేజీ యాజమాన్యంపై విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చదువు చెబుతారని తమ పిల్లలను కాలేజీకి పంపిస్తే కాలేజీ నిర్వాహకులు ఇలాగేనా ప్రవర్తించేదని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు.

# హైదరాబాద్‌లో రెచ్చిపోయిన దొంగలు.. ఖజానా జ్యువెలరీ షాప్‌లో భారీ దోపిడీ...



**శేరిలింగంపల్లి, అక్షర కలం**

నగరంలో దొంగలు మరోసారి రెచ్చిపోయారు. వరుసగా రెండు చోట్ల చోరీలకు పాల్పడ్డారు. కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఉదయం రెండు ఇళ్లలో చోరీలకు పాల్పడిన ఆరుగురు దొంగలు అక్కడ వృద్ధులను బెదిరించి రూ.2 లక్షలతో పాటు బంగారు ఆభరణాల చోరీకి పాల్పడ్డారు.అలాగే మరో ఇంట్లో కూడా దొంగతనం జరిగింది. అలాగే ఇటు చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖజానా జ్యువెలరీ షాప్ లోనూ ఈ ఉదయం ఆరుగురు దొంగలు చోరీకి పాల్పడ్డారు. అప్పుడే షాప్ ఓపెన్ చేసి ఉదయం 10.30 గంటలకు ప్లెడ్జ్ చేస్తున్న సిబ్బందిపైకి ఒక్కసారిగా దూసుకువచ్చిన ఆరుగురు నిందితులు అసిస్టెంట్ మేనేజర్ సతీష్ పై కాల్పులు జరిపారు.దీంతో ఆయన కాలులోకి బులెట్ దూసుకుపోయింది. కాల్పులలతో ఒక్కసారిగా భయపడిన జ్యువెలరీ షాప్ సిబ్బంది భయంతో పరుగులు తీశారు. దొంగలు అందినకాడికి దోచుకుని పరారయ్యారు. ఎక్కువగా వెండి వస్తువులు చోరీకి గురైనట్లు తెలుస్తుంది. గాయపడిన అసిస్టెంట్ మేనేజర్ సతీష్‌ను దగ్గరలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు చోరీ జరిగిన ఖజానా జ్యువెలరీ షాప్ వద్దకు చేరుకుని క్లూస్ సేకరిస్తున్నారు. సీసీటీవీ కెమెరాల ఆధారంగా నిందితులను పట్టుకునేందుకు యత్నిస్తున్నారు. అలాగే దొంగలు జహీరాబాద్ వైపు పారిపోగా.. జిల్లా సరిహద్దు పోలీసులను అధికారులు అప్రమత్తం చేశారు. దొంగలను అరెస్ట్ చేసేందుకు పోలీసులు రంగంలోకి దిగినట్లు తెలుస్తుంది.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్ వేసిన చోట గుంతలు పూడ్చాలి -సిపిఎం



**నల్లగొండ,ప్రతినిధి:( అక్షర కలం ) ఆగస్టు 12**

నల్లగొండ పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం పైప్ లైన్ వేసిన చోట పడిన గుంతలు పూడ్చాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య కోరారు మంగళవారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రజారోగ్య శాఖ సూపరిండెంట్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్లైన్ నిర్మాణం కోసం తొవ్వి సరిగా మట్టి నింపకపోవడం వలన ఏర్పడిన గుంతల లో అక్కడి ప్రజలు పడి ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మ్యానువల్స్ క్యూరింగ్ కాకపోవడం వలన భవిష్యత్తులో మాన్యువల్ కూలి వాటర్ పోకుండా లీకై దుర్గంధం వ్యాపించే ప్రమాదం ఉందని అన్నారు. రోడ్డుకు ఎత్తుగా ఉండడం ద్వారా వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సిసి రోడ్లు ఉన్నచోట పైప్ లైన్ కోసం పగలగొట్టి వదిలేస్తున్నారని అన్నారు. ప్రధానంగా ఎన్జీవోస్ కాలనీ, పాపి రెడ్డి కాలనీ, తిరుమల నగర్, అలకాపురి కాలనీ, ఎఫ్సీఐ కాలనీ, వెంకటరమణ కాలనీ, హిమగిరి కాలనీ, ఇలా పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం జరిగిన ప్రతి చోట మట్టి సరిగా పోయకపోవడం వలన పెద్ద పెద్ద గుంతలు పడ్డాయని అన్నారు. గుంతలలో మట్టి పోసి రోడ్డు లెవలింగ్ చేయాలని సిసి రోడ్ల నిర్మాణం చేయాలని అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు కోట్ల అశోక్ రెడ్డి ఆవుట రవీందర్ లు పాల్గొన్నారు.

# మా పేదల బాధలు అధికారులకు కనిపించడం లేదా

**అక్షర కలం /ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మంఅర్బన్ మండలం , వెలుగుమట్ల గ్రామం వినోబా నవోదయ కాలనీ పేదలు గత 12 ఏళ్లుగా భూదాన భూమిలో ఇళ్ల స్థలాల పోరాటం చేసి 100 గజాల ఇంటి స్థలానికి ప్రొసీడింగ్స్ ,





ఇంటి నెంబర్ సాధించుకుని జీవనం కొనసాగిస్తున్నారు . కలెక్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న మా కాలనీకి కరెంటు నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్న మా పేదల బాధలు అధికారులకు కనిపించడం లేదా అని ఆవేదన వ్యక్తం చేశారు .ఈ భూమి ఎ . 62.07 కుంటల భూమికి హైదరాబాద్ హైకోర్టు వారి నుండి మంచినీరు , కరెంటు ఇవ్వాలని ఉత్తర్వులు జారీచేసినప్పటికీ అమలుకు నోచుకోక కరెంటు లేక చీకటిలో జీవనం కొనసాగిస్తున్నారు . ఇదే భూమిలో కస్తూర్బా గాంధీ బాలబాలికల హాస్టల్ ఏర్పాటు చేసి ఉన్నది.అలాగే ఈ భూమిలో మంచినీళ్ల కొరకు ట్యాంక్ సుమారు ఎకరం భూమిలో నిర్మాణం చేపట్టారు.ఇవి రెండు కూడా భూదాన భూమిలోనే ఉన్నవి . ఈ భూమిలో కొంతమంది రియల్ ఎస్టేట్ కబ్జాదారులు భూములను ఆక్రమించిన దానిపై లోయర్ ఖమ్మం కోర్టులో "స్టేటస్కో"అలాగే 62 ఎకరాల ఏడుకుంటల భూమిలో కొంత భూమిలో ఇళ్ల నిర్మాణం జరిగి,మిగిలిన ఖాళీగా ఉన్న భూమిపై హైకోర్టు నుండి స్టేటస్కో అమలులో ఉంది ఇలా ఉండగానే సాయంత్రం మూడు గంటల సమయంలో వినోబా నవోదయ కాలనీకి రెవెన్యూ పోలీసు వారు ఆ స్థలంలోకి వచ్చి ఇది ప్రభుత్వ భూమి అని జెసిబిలు , ప్రొక్లైన్లు తో వచ్చి శుభ్రం చేయాలని చేస్తున్న క్రమంలో అక్కడి స్థానిక వినోబా నవోదయ కాలనీ ప్రజలు అడ్డుకొని ఈ మంచినీళ్ల ట్యాంక్ మా భూదాన భూమిలోనే ఉన్నది కావున మా కాలనీ ప్రజలకు మంచినీళ్లు అందించాలని వచ్చిన అధికారులను డిమాండ్ చేశారు .

# ఉత్తమ పార్లమెంటేరియన్ కామ్రేడ్ ఏచూరి

## పట్టణంలో పలుచోట్ల జయంతి ఉత్సవాలు

**నల్లగొండ, అక్షర కలం/ ప్రతినిధి :**





ఉత్తమ పార్లమెంటేరియన్ గా అంతర్జాతీయ కమ్యూనిస్టులను ఏకం చేసిన మహా నాయకుడు కామ్రేడ్ సీతారాం ఏచూరి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, పాలడుగు నాగార్జున ,జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య లు అన్నారు మంగళవారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య భవన్లో, 11వ వార్డు కతాలగూడెం లో, 20వ వార్డు పెద్ద బండలో ,43 వ వార్డు డాక్టర్స్ కాలనీలో కామ్రేడ్ సీతారామ్ ఏచూరి 73వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంటు దృష్టికి ఎన్నో ముఖ్యమైన సమస్యలను తీసుకురావటంతోపాటు వాటిపై ప్రశ్నలు సంధించిన సభ్యునిగా రాజ్యసభలో ఏచూరి గుర్తింపు పొందారని కొనియాడారు సమస్యలను సభ దృష్టికి తేవడానికి పార్లమెంటును అడ్డుకోవడాన్ని ఏచూరి సమర్థించే వారిని అన్నారు ప్రజాస్వామ్యబద్ధ పాలనలో చట్టబద్ధమైన అంశమని పేర్కొంటారు. 2015 మార్చి 3న బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఉభయసభలనుద్దేశించి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేసిన ప్రసంగానికి ధన్యావాదాలు తెలిపే తీర్మానానికి రాజ్యసభలో ఏచూరి సవరణలు ప్రతిపాదించారు. దీనిపై జరిగిన ఓటింగ్‌లో ఆయన సవరణ ప్రతిపాదన నెగ్గింది. రాజ్యసభ చరిత్రలోనే ఇలా జరగటం నాలుగోసారిఅని అన్నారు.అమెరికా విదేశాంగ విధానాన్ని ఏచూరి తీవ్రంగా వ్యతిరేకిస్తారు. భారత గణతంత్ర వేడుకలకు బరాక్ ఒబామా ముఖ్య అతిథిగా రావటాన్ని కూడా ఆయన వ్యతిరేకించారు. ఒబామా రాకను వ్యతిరేకిస్తూ, దేశవ్యాప్తంగా వామపక్షాలన్నీ నిరసన ప్రదర్శనలు నిర్వహించాయి. ఇస్లాం ఛాందసవాదం పెరగడానికి అమెరికాయే కారణమని ఏచూరి నిందించే వారిని అన్నారు పశ్చియాసియాలో అమెరికా సైనిక జోక్యం తీవ్రమైన అశాంతికి దారితీసిందని ఆరోపిస్తారు. అమెరికా సైనిక జోక్యం వల్ల ఛాందసవాదం పురుడుపోసుకుంటోందని, ఇటీవల ఇస్లామిక్ స్టేట్ సృష్టిస్తున్న మారణకాండయే నిదర్శనమంటారు. యావత్ ప్రపంచంపై అమెరికా పెత్తనపు ధోరణికి పాల్పడుతోందని ఏచూరి ఆరోపిస్తారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇంధన వనరులను దక్కించుకోవటానికే, పెత్తనం కోసం అర్రులు చాస్తోందని విమర్శిస్తారు. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న ఇంధన రవాణా, వ్యాపారాన్ని నియంత్రించాలన్నదే అమెరికా లక్ష్యమంటారు. అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా బిజెపి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా అనేక ఐక్య ఉద్యమాలను నిర్మించిన యోధుడు కామ్రేడ్ ఏచూరి అని కొనియాడారు వారి ఆశయ సాధన కోసం కార్యకర్తలు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండ అనురాధ మండల కార్యదర్శి నలపరాజు సైదులు ,పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, కుంభం కృష్ణారెడ్డి అవుట రవీందర్ కోట్ల అశోక్ రెడ్డి దండంపల్లి సరోజ అద్దంకి నరసింహ పాక లింగయ్య, గాదె నరసింహ జిల్లా అంజయ్య, బొల్లు రవీందర్ ఊట్కూరి మధుసూదన్ రెడ్డి కొండ వెంకన్న గంజి నాగరాజు, కిరణ్, ఇక్బాల్%ష్ట్ర% సాజిద్,పనస చంద్రయ్య, నోముల యాదయ్య దేవరంపల్లి వెంకట్రెడ్డి, గడగోజు శ్రీనివాస చారి, తదితరులు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే కార్యక్రమం....



**అక్షర కలం /ప్రతినిధి :**

రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి కార్యక్రమం క్రింద కోటి మంది మహిళలను కోటిశ్వర్లను చేస్తే కార్యక్రమం లో భాగంగా సంఘాలల్లో లేని మహిళలను కొత్త సంఘాలుగా ఏర్పాటు చేయడం ఇప్పటికే ఉన్న సంఘాలల్లో సభ్యులను చేర్పించడం కార్యక్రమం కొనసాగుతున్నప్పటికి ఈ నెలలో ఒక ప్రత్యేక కార్యక్రమం తీసుకోవడం జరిగింది ఈ ప్రత్యేక కార్యక్రమం లో మొదటిది వృద్ధ మహిళలను వృద్ధ సంఘాలుగా ఏర్పాటు చేయడం అంటే 60 ఇయర్స్ పై బడిన వృద్ధ మహిళలను 10 నుండి 15 వరకు ఒక సంఘముగా ఏర్పాటు చేయడం వీరికి బ్యాంకు ఖాతా %శీజూవఅ% చేయడం వీరికి పొదుపులు సమావేశం అలవాటు చేయడం, చేస్తూ వీరికి సంబందించిన ఆరోగ్యం మానసిక సమస్యలు ఆర్థిక అవసరాలు సామజిక అవసరాలు మరియు బ్యాంకు రుణాలు సి ఐ ఎఫ్ రుణాలు మ్యాచింగ్ గ్రాంట్లు లాంటి ప్రభుత్వం సహాయాలు కల్పించే అవకాశం ఉంటుందని ఈ సంఘాలు మాములు లాగే నిర్వహించడం జరుతుందని అలాగేకొత్త వికలాంగుల సంఘాలు కూడా ఏర్పాటు చేయాలనీ ఒక్క వికలాంగులు కూడా సంఘాలలో కాకుండా బయట ఉండకూడదని 5గురు సభ్యులు ఉన్నా ఒక సంఘము గా ఏర్పాటు చేయాలనీ వీరికి కావాల్సిన సదరం సర్టిఫికెట్స్ మరు పరికరాలు అమర్చడం ఆరోగ్య కార్యక్రమం సి ఐ ఎఫ్ లోను బ్యాంకు లింకేజీ లాంటి సౌకర్యాలు కల్పించడం చేయబడుతుందని అలాగే 13 ఇయర్స్ నుండి 15 ఇయర్స్ 15 ఇయర్స్ నుండి 18 ఇయర్స్ వరకు వయసు కలిగిన బాలికలతో కిషోర భాలికల సంఘాలు ఏర్పాటు చేయాలనీ వారి వారి వయసుకు దగ్గట్టు వారికోచ్చే సమస్యలు ఈ బాలికలు మోసపోకుండా ఉండేందుకు దైర్యం వారికీ చట్టాల పై అవగహన ఆరోగ్యం పై అవగాహనా మోసపోయినప్పుడు ఎదురుకునే దైర్యం ఆలోచన ఎవరి వలన ఎలాంటి సమస్యలకు పరిష్కారం దొరుకుందో తెలియజేసే కార్యకమాలు నేర్పించబడుతుందని జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి తెలియ జేసినారు.

# జాతీయ త్రోబాల్ కు ఎంపికైన ఎన్ జి కళాశాల విద్యార్థి.....

**అక్షర కలం /ప్రతినిధి :**

తెలంగాణ త్రోబాల్ అసోసియేషన్ వారు నిర్వహించినటువంటి రాష్ట్ర త్రోబాల్ సెలెక్షన్ లో నాగార్జున ప్రభుత్వ కళాశాలకు చెందిన జి. ప్రవీణ్ కుమార్ బి.ఏ ప్రథమ సంవత్సరం విద్యార్థి ఎంపిక కావడం జరిగింది. ఈ విద్యార్థి త్వరలో జార?ండ్లోని రాంచీ పట్టణంలో జరిగే నేషనల్ త్రో బాల్ సెలక్షన్లో పాల్గొనడం జరుగుతుంది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ మాట్లాడుతూ కళాశాలలో క్రీడలకు సముచిత స్థానం కల్పించి విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడతామని తెలియజేయడం జరిగింది కళాశాల ఇన్చార్జి ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఆదెమల్లేశం విద్యార్థిని అభినందించడం జరిగింది . ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ పరంగి రవికుమార్ అకాడమిక్ కోఆర్డినేటర్లు డాక్టర్ డి మునిస్వామి డాక్టర్ అంతటి శ్రీనివాస్ మరియు ఇతర అధ్యాపకులైన డాక్టర్ వెల్దండి శ్రీధర్ ఐ క్యూ ఎ సి కోఆర్డినేటర్ డా.ప్రసన్నకుమార్ సిహెచ్ సుధాకర్ డాక్టర్ బొజ్జ అనిల్ కుమార్ లు విద్యార్థిని ప్రశంసించడం జరిగింది.



# గ్రంథాలయాలు జ్ఞాన కేంద్రాలు...



**నల్లగొండ, అక్షర కలం / ప్రతినిధి :**

గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలని నాగార్జున ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ అన్నారు. మంగళవారం గ్రంథాలయ పితామహుడు ఎస్ ఆర్ రంగనాథన్ జన్మదిన సందర్భంగా కళాశాల గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో గ్రంథాలయ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆధునిక పోటీ ప్రపంచంలో రాణించాలంటే గ్రంథాలయాలను వినియోగించుకొని ముందుకు పోవాలని అన్నారు. రంగరాజన్ గ్రంథాలయాల వర్గీకరణను, కేటాలాగ్ విధానాన్ని అభివృద్ధిపరిచారని అన్నారు. మన ముందు తరాల వారు విజ్ఞానాన్ని వివిధ గ్రంథాలలో పొందుపర్చి పోయారని మనం వాటిని తెరిచి చదివితే చాలని అన్నారు. గ్రంథాలయాలు మనిషి జీవితంలో ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్నాయని అన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ విభాగం అధ్యక్షులు మణెమ్మ, తెలుగు విభాగం అధ్యక్షులు డా. వెల్దండి శ్రీధర్, అర్థశాస్త్ర విభాగం అధ్యక్షులు డా. మునిస్వామి, రాజనీతిశాస్త్రం విభాగం అధ్యక్షులు డా. ఆదే మల్లేశం, జంతుశాస్త్రం విభాగం అధ్యక్షులు డా. జ్యోత్స్న, గ్రంథాలయ విభాగం సిబ్బంది భరణి, శ్రీరాములు, పాల్గొన్నారు.

# సదాశివపేట ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ


**-విధులకు హాజరు కాని డాక్టర్లపై కలెక్టర్ అసహనం వ్యక్తం**

**అక్షర కలం, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి :**

సదాశివపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవల నాణ్యత, రోగులకు అందిస్తున్న సౌకర్యాలను జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఉదయం సమయంలో ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా కలెక్టర్ ఆసుపత్రి ప్రాంగణంలో ప్రవేశించి, అక్కడి పరిస్థితులను సమీక్షించారు. తనిఖీ సమయంలో ఉద్యోగుల హాజరు నమోదు రిజిస్టర్ పరిశీలించి, విధులకు హాజరు కాని కొంతమంది డాక్టర్లపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. విధుల్లో సమయానికి హాజరయ్యేలా సూచనలు చేశారు. వైద్య సిబ్బంది సమయానికి హాజరయ్యేలా బయోమెట్రిక్ హాజరు వ్యవస్థను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మెడిసిన్ రిజిస్టర్ను పరిశీలించిన కలెక్టర్ , రోగులకు ఇవ్వాల్సిన మందుల చీటీని



డాక్టర్లు పద్ధతి ప్రకారం కాకుండా తెల్ల కాగితంపై రాసి ఇస్తున్నారని గుర్తించారు. అలా రాయడం పారదర్శకత కాదని స్టాండర్డ్ ప్రిస్క్రిప్షన్ ప్యాడ్‌లను ఉపయోగించాలని వైద్యులకు సూచించారు. మందుల సరఫరా, స్టాక్ వివరాలు స్పష్టంగా నమోదు చేసి ఉండాలని ఆదేశించారు. అవసరమైన మందులు నిల్వలో ఉన్నాయా,రోగులకు అందించే ఔషధాల సరఫరాలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని,ఆదేశించారు . ఆసుపత్రి లో పేషెంట్లకు అందిస్తున్న భోజన మెనూ, వంట నాణ్యత, పరిశుభ్రతను ప్రత్యక్షంగా పరిశీలించారు చేశారు. ఆహారం రుచి, నాణ్యతను పరిశీలించి, భోజనం సమయానికి అందేలా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా పేషెంట్లతో కలెక్టర్ నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. మందులు సమయానికి అందుతున్నాయా, డాక్టర్లు, నర్సులు సరైన సమయానికి అందుబాటులో ఉన్నారా, శుభ్రత, ఆహారం వంటి అంశాలలో



ఎలాంటి సమస్యలు ఉన్నాయా అని ప్రశ్నించారు. ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రతలో ఎలాంటి లోపాలు ఉన్నా వెంటనే సరిచేయాలని, నిరంతర శుభ్రత పాటించాలని సూచించారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ ... జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకు ప్రతి వైద్య సిబ్బంది తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలు ఎక్కువగా ప్రభుత్వ ఆసుపత్రులపై ఆధారపడుతున్నందున, వారికీ అందిస్తున్న వైద్యసేవల నాణ్యత ప్రమాణాలు తగ్గకుండా చూడాలని వైద్యులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సరస్వతి ,మండల పరిషత్ అధికారిణి లక్ష్మి , మునిసిపల్ కమిషనర్ ఉమ , వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా పోలీసు సిబ్బంది బ్లూ కోల్ట్స్ విధులను ప్రారంభించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

జిల్లాలో పెట్రోలింగ్ బాధ్యతలు నిర్వహించిన మహిళా పోలీసులు






**నల్లగొండ, ప్రతినిధి: (అక్షర కులం ) ఆగస్టు 12**

ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నేరాలను దృష్టిలో ఉంచుకొని మహిళ పోలీస్ సిబ్బంది,పురుష సిబ్బందితో సమానంగా ప్రజల్లోకి వెళ్లి క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలు తెలుసుకుంటూ బాధితులకు బరోసా కల్పిస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలనే ఉద్దేశ్యంతో, అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ గారు అన్నారు. మహిళా పోలీస్ సిబ్బంది అంటే కేవలం పోలీస్ స్టేషన్లో రిసెప్షన్, రికార్డు వర్క్, టెక్ టీమ్ లాంటి విధులకే పరిమితం కాకుండా పోలీసు సంబంధిత అన్ని విధులు క్రైమ్ సంబంధిత, నేర పరిశోధన, కమ్యూనిటీ పోలిసింగ్, బ్లూ క్లోట్స్, నైట్ పెట్రోలింగ్,పిటిషన్ ఎంక్వయిరీ, కోర్ట్ డ్యూటీ, సమాన్స్, మెడికల్ డ్యూటీ, వెహికల్ చెకింగ్, ఎస్కార్ట్ డ్యూటీ, ట్రాఫిక్ డ్యూటీ లు, డయల్ 100, విలేజ్ పోలీస్ ఆఫీసర్,బందోబస్త్ డ్యూటీ ల లాంటివి అన్ని విధులు నిర్వర్తించేలా చర్యలు తీసుకోవడం జరిగుతుందని అన్నారు. అలాగే వారిలో ఆత్మవిశ్వాసం పెంచుటకు సెల్ఫ్ డిఫెన్స్ లాంటి శిక్షణలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాగంగా మొదటగా ఈ రోజు నుంచి ప్రతి పోలీస్ స్టేషన్ పరిదిలో మహిళా పోలీస్ సిబ్బంది బ్లూ కోల్ట్స్ విధులు నిర్వహించడం జరుగుతుందనీ జిల్లా ఎస్పీ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ మౌనిక ఐపీఎస్,అడిషనల్ ఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్.బి సిఐ రాము, 2 టౌన్ సిఐ రాఘవరావు, ట్రాఫిక్ సీఐ మహాలక్ష్మయ్య, ఆర్.ఐలు సూరప్ప నాయుడు,సంతోష్,శ్రీను మహిళా ఎస్.ఐలు శ్రావణి,విజయ బాయి పాల్గొన్నారు.

# ఎఫ్.ఆర్.ఎస్. ద్వారా హాజరు నమోదు కట్టుదిట్టంగా నమోదు చేయాలి.... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**విద్యార్థుల ఎన్ రోల్ మెంట్ అధికంగా ఉన్న 237 పాఠశాలల్లో టీచర్ల కొరత రాకుండా చర్యలు**

**యూ.డి.ఐ.ఎస్.సి పోర్టల్ లో పాఠశాల వివరాలను అప్ డేట్ చేయాలి**

**పాఠశాలలో బ్యాగ్ లెస్ డే నిర్వహించాలి**

**ఎఫ్.ఆర్.ఎస్. విధానంలో హాజరు నమోదుపై విద్యా శాఖ అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**





ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఎఫ్.ఆర్.ఎస్. ద్వారా హాజరు నమోదు కట్టుదిట్టంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ఎఫ్.ఆర్.ఎస్. విధానంలో హాజరు నమోద పై విద్యా శాఖ అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులకు సెలవు మంజూరు సమయంలో పాఠాలకు ఇబ్బందులు రాకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయుల, చదివే విద్యార్థుల పూర్తి వివరాలు ఎఫ్.ఆర్.ఎస్. లో 3 రోజులలో ఎన్ రోల్ చేయాలని అన్నారు. విద్యా శాఖలో ఉపాధ్యాయులకు జారీ చేసిన డిప్యూటేషన్ పై రివ్యూ నిర్వహించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో 1600 ప్రభుత్వ పాఠశాలల్లో 65 వేలకు పైగా విద్యార్థులు చదువుతుంటే, వీటిలో 237 పాఠశాలల్లో 56 వేల 300 మంది విద్యార్థులు ఉన్నారని, ఈ 237 పాఠశాలల్లో ఎక్కడా టీచర్ కొరత రాకుండా చూడాలని, సాంక్షన్ పోస్ట్ లను పూర్తి స్థాయిలో భర్తీ చేయాలని కలెక్టర్ మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. మండలంలో ఉన్న హెడ్ మాస్టర్ లకు ఎఫ్.ఆర్.ఎస్. లో ఉన్న సాంకేతిక సమస్యల పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలకు విద్యార్థులు గైర్హాజరయితే రెగ్యులర్ ఫాలో అప్ చేయాలని అన్నారు. టీచర్లు, విద్యార్థుల హాజరు అంశం అత్యంత ప్రాధాన్యతగా పరిగణించడం జరుగుతుందని అన్నారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో ఎఫ్.ఆర్.ఎస్. 77 శాతం ఉండటం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సమగ్ర శిక్ష అభియాన్ క్రింద పని చేస్తున్న కాంట్రాక్టు సిబ్బంది పని తీరు మెరుగు పర్చుకోవాలని అన్నారు. 3 నెలల సమయంలో పని తీరు రివ్యూ చేయడం జరుగుతుందని, మంచి ఫలితాలు రాని పక్షంలో చర్యలు తీసుకుంటామని అన్నారు. యూ.డి.ఐ.ఎస్.సి. పోర్టల్ లో పాఠశాల సంబంధించి వివరాలను 15 రోజుల్లో అప్ డేట్ చేయాలని, ఎం.ఐ.ఎస్ ఆపరేటర్లు, హెడ్ మాస్టర్ లతో సమన్వయం చేసుకుంటూ వివరాలను నమోదు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఆగస్టు చివరి నాటికి అపార్ నెంబర్ జనరేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే మెరిట్ విద్యార్థులను పీఎంశ్రీ ఫీల్డ్ విజిట్ క్రింద స్పెస్ స్టేషన్ తీసుకొని వెళ్ళేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని అన్నారు. పాఠశాలల్లో ఒక రోజు బ్యాగ్ లెస్ డే గా పెట్టాలని, ఆ రోజు పిల్లలతో గ్రూప్ డిస్కషన్, డిబేట్, క్రీడలు మొదలైన వివిధ కార్యక్రమాల అమలు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి నాగ పద్మజ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షానికి నీటి వరదలో చిక్కుకున్న గౌరీ కుంట తండా

**అక్షర కలం, కొండమల్లేపల్లి.**

కొండమల్లేపల్లిమండల కేంద్రంలో సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి మండల పరిధిలో గల గౌరికుంట తండా మొత్తం జలమయమైంది. కొండమల్లేపల్లి మండల పరిధిలోని గౌరికుంట తండా గ్రామపంచాయతీ స్థానిక నల్గొండ రోడ్డులో సోమవారం రాత్రి భారీ వర్షం కురవడంతో తండా పై పక్కన ఉన్నటువంటి అభనబోయిన గూడెం నుండి నల్లకుంటకు వెళ్లాల్సిన నీరు అక్కడ






కట్ట తెగిపోవడంతో వరద మొత్తం ఈ తండా పై రావడంతో మొత్తం చెరువును తలపించేలా జలమయమైపోయాయి. ఇంత వరద రావడానికి అబ్బన బోయిన గూడెం సమీపంలో నిర్మించిన ఓ ఫంక్షన్ హాల్ ఎత్తు పెంచి వరద కట్ట పోయడంతో పట్టణంలోని నల్లకుంటలకు వెళ్లాల్సిన వర్షపు నీళ్ళు మొత్తం ఈ తండా పై రావడంతో తండాలో ఉన్న ఇండ్లుమొత్తం జలమయం అయిపోయాయి. ఈ విషయాన్ని గ్రామస్తులు స్థానిక ఉన్నతాధికారులకు చరవాణి ద్వారా విన్నవించుకున్నప్పటికీ ఏ ఒక్క అధికారి కూడా స్పందిస్తలేరని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గతంలో కూడా ఇదేవిధంగా భారీ వర్షం కురవడంతో తండాలో ఉన్న ఇండ్లను జలమయం అయిపోయాయి. అప్పుడు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్ట లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికీ భారీ వర్షం కురిసినప్పుడల్లా తండావాసులు వరదల్లో చిక్కుకొని ఇళ్లలో ఉన్న నిత్యవసర సరుకులు కూడా తడిసిపోయి ఇబ్బందులు పడుతున్నామని రాత్రి వేళల్లో జాగారం చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నాయని అంతేకాక ఈ వర్షపు నీటిలో పాములు తేళ్లు ఇలాంటి విష పురుగులు వస్తాయోనని బిక్కుబిక్కుమంటూ జాగారం చేయాల్సిన పరిస్థితి తలెత్తుతుందని తండావాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇలాంటి వరద రాకుండా శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని అభ్యర్థిస్తున్నారు. అసలు మల్లె పల్లి నల్ల కుంటకు రావలసిన నీరు ఎక్కడికి వెళ్తున్నట్టు దీనికి సమాధానం ఎవరు చెప్పాలి. అధికారులు ఇప్పటికైనా స్పందించగలరు అని ప్రజలు కోరుకుంటున్నారు.

**నల్లకుంటకు నీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలి**

**కుంభం యాదగిరి గౌడ్ కొండమల్లేపల్లి**

ఇన్ని సంవత్సరాల నుండి రాని వరదా గౌరికుంట తండాకు ఇప్పుడు ఎందుకు వస్తుంది ఒకసారి గమనించండి పచ్చర్ల బావి జానీ జాన్ తండా కొత్త బావి కొన్ని గ్రామాల వరద నీళ్లు పచ్చర్ల బావి గ్రామం నుండి ఒక పిల్ల కాలువ ఉండేది ఎప్పుడు నిర్మాణాల వల్ల ఆ కాలువను పూడిచినారు అది పూర్చకముందు ఆ కాలువ నుండి వచ్చిన వాటర్ కొండమల్లేపల్లి కుంట లోనికి వెళ్ళేవి. అలా రాకుండా ఒక వ్యక్తి ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపట్టి అడ్డుకట్టలు వేసినందుకు గౌరీ కుంట తండా కు ఆ వరద వెళ్లి అక్కడ నిల్వ ఉంటుందని కనుక పై ఆఫీసర్లు గమనించి మా కొండమల్లేపల్లి గ్రామములో ఉన్నటువంటి కుంటాలోనికి వాటర్ వచ్చేటట్టు చేయగలరని మనవి

# మూడు రోజులు పాటు విశేష సౌర విద్యాయాగ మహోత్సవం - మహేశ్వర శర్మ సిద్ధాంతి



**అక్షర కలం, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి :**

సంగారెడ్డి మండలం ఫసల్వాదిలోని గురుదత్త ఆశ్రమంలో సౌర విద్యాయాగం మహోత్సవం నిర్వహిస్తున్నట్లు స్థానిక పీఠాధిపతి మహేశ్వర శర్మ సిద్ధాంతి తెలిపారు. ఆగస్టు 15,16,17 మూడు రోజులు పాటు విద్యా గణపతి, అపరాజిత నవయాతన, శ్రీవిద్యా యాగం వంటి క్రతువులు జరుగుతాయన్నారు. శ్రీవిద్యా సాంప్రదాయంలో 12 రకాల విశేష అర్చనలు, 108 విశేష ప్రసాదాలు, లక్షల సూర్య నమస్కారాలతో తొలిసారిగా సూర్య మెరువు నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో విద్యాపీఠం సహాధ్యక్షులు ప్రశాంత్ కుమార్ పాల్గొన్నారు.

# మూసి నదిని పరిశీలించిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారు.

**వర్షాల దృష్ట్యా ప్రజలు జాగ్రత్తలు పాటించాలి.**

**లోతైన నీటిలోకి, ఉదృతమైన నీటి ప్రవాహం లోకి వెళ్ళవద్దు.**

**... నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.**

**అక్షర కలం/ ప్రతినిధి:**

మూసి నదిలో వరద ఉదృతి దృష్ట్యా జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ గారు ఈరోజు సూర్యాపేట రూరల్ పరిధి ఎదురువారిగూడెం – బీమారం వంతెన వద్ద మూసి నది ప్రవాహాన్ని సంభంది %జ×% రాజశేఖర్, %ూ×% బాలు నాయక్, మూసి అధికారులతో కలిసి పరిశీలించారు. వర్షాల దృష్ట్యా పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, మూసి ప్రాజెక్ట్ అధికారులతో సమన్వయంగా పని చేయాలని అన్నారు. పరిస్థితులు అంచనా వేస్తూ మూసి పరివాహక గ్రామాల ప్రజలను జాగ్రత్త పరచాలని ఆదేశించారు. వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని ఎస్పీ గారు కోరారు. ప్రవాహ ఉదృతి ఉన్న నీటిలోకి దిగవద్దని, లోతు ఎక్కువగా ఉన్న నీటిలోకి వెళ్ళవద్దు అని చేపల వేటకు వెళ్ళవద్దు అని ఎస్పీ గారు కోరారు, ప్రమాద తీవ్రత ఉన్న ప్రాంతాలలో పోలీసు సిబ్బందిని విధుల్లో ఏర్పాటు చేశామని, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశామని పోలీసు సూచనలు ప్రజలు పాటించాలని కోరారు. అత్యవసర సమయాల్లో డయల్ 100 కు, జిల్లా స్పెషల్ బ్రాంచ్ కంట్రోల్ 8712686026 ఫోన్ చేసి పోలీసు సేవలు పొందాలి.



# అర్ధరాత్రి వెంటనే స్పందించిన మున్సిపల్ అధికారులు

**అక్షర కలం/ప్రతినిధి :**

సూర్యాపేట జిల్లా కేంద్రం..అర్ధరాత్రి 12 గంటలకు సూర్యాపేట పట్టణంలోని స్థానిక 27వ వార్డు ప్రియాంక కాలనీ ప్రధానమైన కాలువ భారీ వర్షానికి చెత్త చెదారం పేరుకుపోయి నీటి ప్రవాహం లేక నివాసాలకు వైపు ఆ మురికి నీరు ప్రవహించడం జరిగింది కొన్ని వార్తా చానల్లో మున్సిపాలిటీ వారు మీకేమైనా సమస్యలు ఉంటే మాకు తెలుపగలరు అని చదివినాము వెంటనే మున్సిపాలిటీకి ఫోన్ చేయడం జరిగింది మున్సిపాలిటీ సిబ్బంది వచ్చి సమస్యని పరిష్కారం చేయడం జరిగింది గౌరవనీయులైన మున్సిపల్ కమిషనర్ గారికి ధన్యవాదాలు.

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**అక్షర కలం/ ప్రతినిధి :**

మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారు, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గార్ల నాయకత్వంలోతెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రివర్యులు కెప్టెన్.ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి గార్ల సహకారంతో...లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి లబ్ధిదారుని వివరాలు:–దోసపాటి అశోక్ తండ్రి ఆశీర్వాదం నివాసం:– ధర్మపురం గ్రామం, పెన్ పహాడ్ మండలం22,500/– (ఇరవై రెండు వేల ఐదు వందల రూపాయలు) అందజేశారు.

# కనీస వేతనాల సలహా మండలి సిఫారసులు అమలు చేయాలి.

**అక్షర కలం /ప్రతినిధి:**

రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల సవరిస్తూ 2021లో విడుదల చేసిన ఐదు ప్రిలిమినరీ జీఓలను యధాతథంగా గెజిట్ చేయాలనీ, కనీస వేతనాలపై వేసిన సబ్‌కమిటీ కాలయాపనకు స్వస్తి చెప్పాలని,వేతనాల పెంపులో సుప్రీం కోర్టు తీర్పులను పరిగణనలోకి తీసుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కనీస వేతనాల జీవోల విడుదల కోసం మంగళవారం సిఐటియు రాష్ట్ర కమిటీ మేరకు డిప్యూటీ లేబర్ కమిషనర్ జి బి ఎన్ స్వామి కు వినతిపత్రం అందజేశారు.ప్రభుత్వ విడుదల చేసిన ఐదు పిలిమినరీ జీవోలను వెంటనే గెజిట్ చేయాలని మిగిలిన 68 షెడ్యూల్డ్ పరిశ్రమల జీఓలను వెంటనే విడుదల చేయాలని కోరారు.కనీస వేతనాల సవరణకు సుప్రీం కోర్టు తీర్పులను పరిగణనలోకి తీసుకోవాలని,కనీస వేతనాల సలహా మండలి ప్రతిపాదనలు పక్కనపెట్టి కేబినెట్ సబ్ కమిటీ చేస్తున్న కాలయాపనకు స్వస్తి చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రమేర్పడిన పదేండ్లలో నాలుగు కనీస వేతన సలహా మండళ్లు చేసిన సూచనలను గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బుట్టదాఖలు చేసిందని తప్పుబట్టారు.2016 నుంచి 2021 వరకు సాగిన కనీస వేతనాల సలహా మండలి సూచనలతో 2021లో ఐదు షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్లకు బీఆర్ఎస్ ప్రభుత్వం జీవోలను జారీ చేసిందనీ,ఆ తర్వాత యాజమాన్యాల ఒత్తిడితో గెజిట్ చేయకుండా పెండింగ్‌లో పెట్టిందని విమర్శించారు.షెడ్యూల్డ్ పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికులకు జారీ చేసిన జీవోలను గెజిట్ చేయకపోవడం వల్ల ప్రతి నెలా రూ.6 వేల కోట్లు నష్టపోతున్నారని వాపోయారు. ఇలా కార్మికుల శ్రమ దోపిడీని ప్రోత్సహిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు వత్తాసు పలకడం అన్యాయమని పేర్కొన్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తన కార్మిక వ్యతిరేక చర్యను విడనాడి కనీస వేతనాల సలహా మండలి సిఫారసుల ప్రకారం 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్ పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికుల కనీస వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండం పల్లి సత్తయ్య, జిల్లా కోశాధికారి బాణాల పరిపూర్ణ చారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# చదువుల తల్లికి ఆర్థిక సాయం.



**కొండమల్లేపల్లి. ప్రతినిధి:( అక్షర కలం) ఆగస్టు 12**

కొండమల్లేపల్లి మండలం జేత్య తండా కు చెందిన కేతావత్ స్రవంతి. తల్లి తండ్రులు నాన్న లారీ డ్రైవర్, అమ్మ పండ్ల బండి(డిండి రోడ్ లో ). రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబం. కానీ స్రవంతి ప్రభుత్వ పాఠశాల లో చదువుతూ 10వ తరగతి లో 9.5, ఇంటర్ ఎంపీసీ లో 994(స్టేట్ %తీుఖఅ)% )తో, ఐఐటీ లో 1432 ర్యాంక్ తో చదువుల తల్లి గా పేరు గాంచింది. ఛతిస్గడ్ లో (ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ బిలాయ్ )సీట్ వచ్చింది. కానీ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని చదువుకు పేదరికం అడ్డం కావొద్దని మన హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ తరఫున 15,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో అన్వేష్ రెడ్డి, కేస నరేష్, సాయిచంద్ర, అంజి, ప్రణీత్,శివ, మణిదీప్ పాల్గొన్నారు.

# నిండు కుండలా నాగార్జున సాగర్ జలాశయం...

**నాగార్జునసాగర్, ప్రతినిధి:( అక్షర కలం ) ఆగస్టు 12**

నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కు మళ్ళీ ప్రారంభమైన వరద ప్రవాహం . ప్రాజెక్ట్ అధికారులు ఉదయం నుంచి విడతల వారిగా 8 క్రస్ట్ గేట్లు నుండి సాయంకాలం వరకు 18 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల దాటికి వరద ప్రవాహం భారీగా కొనసాగుతోంది. అప్రమత్తమైన ప్రాజెక్టు అధికారులు



ముందుజాగ్రత్తగా మంగళవారం నాడు సాగర్ డ్యామ్ 18 క్రస్ట్ గేట్లను 5 ఫీట్లు మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. నాగార్జున సాగర్ జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతూనే ఉంది. ప్రాజెక్టు ఇన్ ఫ్లో 1,86,384 క్యూసెక్కులు కాగా,ఔట్ ఫ్లో 1,86,384 క్యూసెక్కులుగా ఉంది. 18 క్రస్ట్ గేట్ల ద్వారా 1,44,864 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ జలాశయానికి వచ్చిన నీటిని వచ్చినట్లుగానే మొత్తం అవుట్ ఫ్లో గా విడుదల చేస్తున్నారు.

**నాగార్జునసాగర్ నీటి సమాచారం...**

నాగార్జున సాగర్ డ్యాం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 589.50 అడుగులవద్ద నీరు నిల్వవుంది. డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 310 టీఎంసీల నీరు నిల్వ ఉంది. జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 28,420 క్యూసెక్కుల నీటిని,కుడి కాలువ ద్వారా 7,086 క్యూసెక్కుల నీటిని,ఎడమ కాలువ ద్వారా 3,910 క్యూసెక్కుల నీటిని,ఎస్.ఎల్.బి.సి ద్వారా 1,800 క్యూసెక్కుల నీటిని, లోలేవల్ కెనాల్ ద్వారా 300 క్యూసెక్కులు నీటినీ , నాగార్జునసాగర్ జలాశయానికి మొత్తం ఇన్ఫ్లో 1,86,384 క్యూసెక్కులు కాగా ,రిజర్వాయర్ నుండి మొత్తం 1,86,384 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# గ్రామపంచాయతీ ఈవోకు సిపిఎం వినతి

## జగదీష్ కాలనీ శివారు ఎల్బీజీ నగర్ లో మంచినీటి సమస్య పరిష్కరించండి

**అక్షర కలం/ భద్రాచలం**

భద్రాచలం పట్టణంలోని జగదీష్ కాలనీ శివారు ఎల్ బి జి నగర్ కాలనీలో మంచినీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సిపిఎం పార్టీ వార్డు కమిటీ ఆధ్వర్యంలో భద్రాచలం గ్రామపంచాయతీ ఈ.వో శ్రీనివాసరావుకు వినతిపత్రం అందించడం జరిగింది. వినతి పత్రం స్వీకరించిన ఈ.వో సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామిలు మాట్లాడుతూ గత పది నెలలుగా జగదీష్ కాలనీ శివారు ఎల్. బి. జి నగర్ లో మంచినీరు రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే సమస్య పరిష్కరించాలని కోరారు. గత పది నెలల క్రితం గ్రామపంచాయతీ డిపార్ట్మెంట్ వారు డ్రైనేజీ నిర్మాణం సందర్భంగా మంచినీరు పైపులను తొలగించారని నాటి నుండి నేటి వరకు స్కీము వాటర్, మిషన్ భగీరథ గోదావరి నీళ్లు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. నిర్మించిన డ్రైనేజీ పై పెద్ద సైజు బిల్లలు వేశారని దానికి సమానంగా సి సి రోడ్డు పోస్తామని చెప్పి నేటికీ పోయకపోవడంతో అంబులెన్సులు, ఆటోలు రాక ఇబ్బంది పడుతున్నారని తక్షణం సీసీ రోడ్డు నిర్మాణం కూడా పూర్తి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు అంబోజీ రత్నం,పార్టీ సభ్యులు బియ్యని సౌభాగ్యం, స్థానికులు మారెళ్ళ అనసూర్య, బయ్యర్ల వెంకటరమణ, ఝాన్సీ, ఏనిక శిరీష, కాటిబోయిన భవాని ఏనిక రాణి బి రమణ, చంద్రమ్మ,తిరుపతమ్మ, జానకి సమ్మక్క తదితరులు పాల్గొన్నారు..



# పార్లమెంట్ వద్ద కాంగ్రెస్ ఎంపీల వినూత్న ప్రదర్శన

## కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రాతో కలిసి పాల్గొన్న ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం: మింతాదేవి బొమ్మతో కూడిన టీ షర్ట్ లు ధరించి మంగళవారం పార్లమెంట్ వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన ప్రదర్శనలో కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రాతో కలిసి పాల్గొన్న ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, తదితర ఎంపీలు.

## ఓటర్ల జాబితాలో అవకతవకలపై విమర్శలు ఇలా..




మింతాదేవి మొట్టమొదటి ఓటరుగా నమోదు చేసుకున్న మహిళ ఆమె వయసు 124 సంవత్సరాలు124 నాట్ అవుట్



అన్న నినాదాన్ని టీ షర్ట్ పై రాసుకుని ఎంపీల ప్రదర్శన ఎన్నికల కమిషన్ తప్పిదాలను వెలికి తీసేందుకు చేస్తున్న ప్రయత్నంలో భాగంగా ప్రదర్శన

# ఆవిర్భావ సభకు తరలి వెళ్ళిన హుస్నాబాద్ నియోజకవర్గ ముదిరాజ్ నాయకులు....





**అక్షర కలం/ ప్రతినిధి :**

హైదరాబాదులో మంగళవారం నిర్వహించిన %బీూ% ఆవిర్భావ సభకి సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం నుండి ముదిరాజ్ నాయకులు తరలి వెళ్లారు. ముదిరాజులను బిసి-డి గ్రూప్ నుండి బీసీఏ గ్రూపులోకి వెంటనే చేర్చాలని ముదిరాజ్ కార్పొరేషన్ కు 1000 కోట్ల నిధులు వెంటనే కేటాయించాలి అని నామినేటెడ్ పదవుల్లో ముదిరాజులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని మహబూబ్నగర్ జిల్లాను పండుగ సాయన్న జిల్లాగా మార్చాలి అని పండుగ సాయన్న మరియు కరువు కృష్ణస్వామి జయంతులను అధికారికంగా నిర్వహించాలని రాష్ట్రంలో ఉన్నటువంటి మత్స్యకారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి అనే డిమాండ్లతో ఈ సభను ఏర్పాటు చేసినట్లు ముదిరాజ్ సంఘం నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలో.. తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి జనవేని శ్రీనివాస్ ముదిరాజ్. సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు సుంకర ప్రదీప్ ముదిరాజ్. నియోజకవర్గ ఇన్చార్జ్ ఎడల రమేష్ ముదిరాజ్. హుస్నాబాద్ మండల ఇంచార్జ్ దొంతరవేని శ్రీనివాస ముదిరాజ్. హుస్నాబాద్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కొన్న మల్లయ్య. సంఘ కార్యదర్శి శ్రీనివాస్. పోతారం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సున్నపు రమేష్ కార్యదర్శి మేడవేణి. ఆంజనేయులు. పినకాశి రమేష్. కాశీబోయిన రవి ముదిరాజ్. శ్రీనివాస్ ముదిరాజ్. మహేష్ ముదిరాజ్. నియోజకవర్గ ముదిరాజులు నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి.

**అక్షర కలం,కొండమల్లేపల్లి.**

కొండమల్లేపల్లి మండల ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు దూదిపాల శాఖ శ్రీధర్ రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండమల్లేపల్లి లో విద్యార్థులందరికీ బూట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దూదిపాలశ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. నాగేశ్వర్ రావు ,మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు పంచాయతీరాజ్ ఏఈ ఇందిర పాఠశాల ఉపాధ్యాయులు మాలె జనార్దన్ రెడ్డి , కట్టెబోయిన శ్రీనివాసులు, జాన్ నాయక్, వెంకట్ ,అశోక్, శివ ప్రసాద్ రెడ్డి మధుసూదన్, నాగార్జున, నజీ రుద్దీన్, సైదులు, అంజయ్య, సైదా నాయక్, గణేష్, నీరజ, శ్రీదేవి, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.




# దేశానికే ఆదర్శ నేత "కామ్రేడ్ సీతారాం ఏచూరి"

## సిపిఎం మండల కార్యదర్శి కే నరేందర్..




**అక్షర కలం/ కారేపల్లి:**

ఉన్నత చదువులు చదివి, కార్మిక కర్షకుల సిద్ధాంతంకై ఉన్నతంగా ఆలోచించే ఉద్యమకారుడు సీతారాం ఏచూరి అని సిపిఎం సింగరేణి మండల కార్యదర్శి కే నరేంద్ర కొనియాడారు. సిపిఎం సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రముఖ మేధావి, సిపిఎం ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శిగా పనిచేసి, కమ్యూనిస్టు సిద్ధాంతమే భారత దేశ అభివృద్ధికి మార్గదర్శకమని నమ్మి,ఆ సిద్ధాంత అభివృద్ధికి జీవితం అంకితం చేసిన విప్లవకారుడు సీతారాం ఏచూరి 73వ జయంతి కార్యక్రమం సిపిఎం డివిజన్ కమిటీ సభ్యులు వజ్జ రామారావు అధ్యక్షతన జరగగా నరేంద్ర మాట్లాడుతూ కమ్యూనిస్టు అగ్రనేతల అండతో సిపిఎం పార్టీని,కమ్యూనిస్టు ఉద్యమాన్ని భారతదేశ నలుదిశల విస్తరింపజేసినాడని, మార్క్సిస్టు సిద్ధాంతాన్ని భారత దేశ పరిస్థితుల కనుగుణంగా అన్వయించడంలో కీలక పాత్ర పోషించారని, భారత జాతిని కులాలుగా ,మతాలుగా విభజించి హిందూ మతంతో సంబంధం లేని హిందూ మతాన్ని రాజకీయ అధికారం కోసం వాడుకునే మతోన్మాద శక్తులకు ఎదురు నిలిచి పోరాడి ఇండియా కూటమికి రూపు రేఖలు దిద్దిన మార్గదర్శి అని ఆ కారణంగానే అనేక అక్రమాలకు పాల్పడి చావు దప్పి కన్ను లొట్టబోయినట్టు మూడోసారి మోడీ అధికారంలోకి రావలసిన దుస్థితి ఏర్పడిందని కొనియాడారు. కమ్యూనిస్టు ఉద్యమం మార్గదర్శిని,భారత ప్రజలు తమ గురించి నిత్యం ఆలోచించే మెదడుని కోల్పోయారని ఆ లోటు తీరదని ఆయన ఆశయ సాధన కోసం పోరాడడమే కమ్యూనిస్టులు, ప్రజాతంత్ర శక్తుల ముందున్న కర్తవ్యం అని అందుకు ప్రజలను చైతన్యపరిచి ఆయన ఆశయ సాధనకై ముందుకు సాగాలని కె నరేంద్ర పిలుపునిచ్చారు. జయంతి కార్యక్రమంలో మున్నా,మోహన్ రావు,కుమార్,కృష్ణ,రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

# దుఃఖంలో తోడుగా పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్

## - బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

**అక్షర కలం/ తిరుమలాయపాలెం:**

తిరుమలయపాలెం: తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ మరోసారి మానవత్వాన్ని చాటుకుంది. జూలై 16వ తేదీ నుంచి 31వ తేదీ మధ్య మరణించిన వ్యక్తుల కుటుంబాలకు మంగళవారం ఒక్కో కుటుంబానికి రూ. 10వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సాయంతో తిరుమలయపాలెం మండలంలోని పిండి ప్రోలు, తెట్టెలపాడు, గోపాయిగూడెం, జింకలగూడెం, జల్లెపల్లి, హైదర్ సాయిపేట, సుబ్లేడు, హస్నాబాద్, లక్ష్మీదేవిపల్లి, రఘునాథపాలెం,



కాకరవాయి, సోలిపురం, పైనంపల్లి, రాజారం, బచ్చోడు, బీరోలు, తాళ్ళచెరువు గ్రామాల బాధిత కుటుంబాలకు మానసిక ధైర్యం కలిగింది. ప్రజల కష్టసమయంలో అండగా నిలబడటం పీఎస్ఆర్ ట్రస్ట్ లక్ష్యమని, భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బెల్లం శ్రీను, రామసహాయం నరేష్ రెడ్డి, రామసహాయం అరవింద్ రెడ్డి, కొప్పుల అశోక్, బోడా మంగీలాల్, ఉన్నం రాజశేఖర్, అంబేద్కర్, గుర్రాల శ్రీనివాస్ రెడ్డి, ఫయాజ్ పాల్గొన్నారు.

# రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మాట్లాడుతున్న బిజెపిని గద్దె దించాలి




**నల్లగొండ, ప్రతినిధి: (అక్షర కలం) ఆగస్టు 12**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా, అమలుకు చట్టం చేయకుండా వాటికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న బీజేపీపై సామాజిక వర్గాలు, ప్రజలు చైతన్యం సాధించి ఢిల్లీ గద్దె దించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున పిలుపునిచ్చారు.దేశంలో అధికారంలో ఉన్న బిజెపి, 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించకుండా పార్లమెంట్లో రాజ్యాంగ సవరణ చేయకపోవడం, బీసీల పట్ల వ్యతిరేక భావజాలాన్ని బహిర్గతం చేస్తోందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన తీర్మానంపై గవర్నర్ వెంటనే సంతకం చేయాలని డిమాండ్ చేశారు. కానీ గవర్నర్ బీజేపీకి తలొగ్గి బిల్లుపై నిర్ణయం తీసుకోవడం లేదని ఆయన విమర్శించారు.తెలంగాణ నుండి బీజేపీకి చెందిన 8 మంది ఎంపీలు పార్లమెంట్లో నోరు మెదపకపోవడం, కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ "బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయలేము" అని చెప్పడం సిగ్గుచేటు చర్య అని పేర్కొన్నారు. వెంటనే బండి సంజయ్ బీసీలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.బీహార్‌లో జరుగుతున్న ఎన్నికల్లో పెద్ద ఎత్తున నకిలీ ఓటర్లను సృష్టించి అధికారంలోకి రావడానికి రాజ్యాంగ హక్కులను ఉల్లంఘిస్తున్నారని ఆరోపించారు. బీజేపీ అధికారంలో ఉన్న అనేక రాష్ట్రాల్లో దళితులు, గిరిజనులు, మైనార్టీలు, అణగారిన వర్గాలపై దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నాయని, మనువాద భావజాలంతో రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు చేస్తున్నారని తెలిపారు.బీసీల రిజర్వేషన్లను రద్దు చేయాలనే బీజేపీ యత్నాలను ప్రజలు అర్థం చేసుకుని, పెద్ద ఎత్తున పోరాటాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి మండల కమిటీ సభ్యులు కొండా వెంకన్న అధ్యక్షత వహించగా, సిపిఎం మండల కార్యదర్శి నలపరాజు సైదులు, జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, మండల కమిటీ సభ్యులు పోలే సత్యనారాయణ, జిల్లా అంజయ్య, బుల్లు రవీందర్, మల్లెబోయిన రామలింగయ్య, కొత్త అంజయ్య, కట్ట అంజయ్య, మానుపాటి ఎల్లయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లకు ప్రాధాన్యత

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి






**హైదరాబాద్,అక్షర కలం/ ప్రతినిధి : ఆగస్టు 12**

సమావేశంలో ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు గారు పాల్గొన్నారు. మంత్రి సీతక్క గారు మరియు సంబధిత ఉన్నతాధికారులు, కాంట్రాక్టర్లు, బ్యాంకర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న యంగ్ స్టేట్‌తెలంగాణ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే మా ప్రభుత్వ లక్ష్యంఅందులో భాగంగానే హైబ్రిడ్ యాన్యుటి మోడ్(హ్యామ్) రహదారుల నిర్మాణానికి శ్రీకారం చుట్టాంప్రతి గ్రామాన్ని..మండల కేంద్రానికి,ప్రతి మండలాన్ని..జిల్లా కేంద్రానికి..ప్రతి జిల్లాను రాష్ట్ర రాజధానికి కలిపే విధంగా రోడ్ల నిర్మాణం..ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో 17 ప్యాకేజీలో 5190కి. మీ రోడ్లు వేయబోతున్నాం..పంచాయతీరాజ్ శాఖ ద్వారా 17 ప్యాకేజీలలో 7,947 కి.మీ. రోడ్ల అభివృద్ధిసీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి సహకారంతో పెద్ద ఎత్తున మంచి రోడ్లు వేసుకోబోతున్నాం సంక్షేమం తో పాటు అభివృద్ధి కూడా అవసరమే కాబట్టి రోడ్లకు ప్రాధాన్యతనిస్తున్నాం అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు అన్నారు.




# మూసి నీటి ప్రవాహం వల్ల కేతేపల్లి మండలం భీమారం వద్ద ఉన్న లో లెవెల్ కాజ్ వే పై రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి...





**నల్లగొండ, ప్రతినిధి( అక్షర కలం ) ఆగస్టు 12**

మంగళవారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి మూసి డ్యామ్ ను సందర్శించారు.నీటిపారుదల శాఖ ,ఇంజనీరింగ్ అధికారులతో మూసి ప్రాజెక్టు ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో, అలాగే ప్రాజెక్టు వద్ద ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా గేట్లకు సంబంధించి, ఇతర సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు . ప్రస్తుతం ప్రాజెక్టు నుండి బయటికి పంపిస్తున్న నీటి వివరాలను అడగగా 13000 క్యూసెక్కుల నీటిని కిందికి వదులుతున్నట్లు ఇరిగేషన్ అధికారులు జిల్లా కలెక్టర్ కు తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీలు కేతేపల్లి మండలంలోని భీమారం గ్రామం వద్ద ఉన్న లో లెవెల్ కాజ్ వే ను తనిఖీ చేశారు.మూసి నుండి ఎక్కువ నీరు విడుదల చేసినా, లేదా ఎగువ ప్రాంతాలలో కురిసే వర్షం కారణంగా నీటి ప్రవాహం ఎక్కువైతే కాజ్ వే పై నుండి నీరు ప్రవహిస్తుందని, 20 వేల క్యూసెక్కులు మూసి నుండి వదిలినప్పుడు మాత్రమే సమస్య ఉత్పన్నం అవుతుందని ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ విషయం పై జిల్లా కలెక్టర్,ఎస్ పి లు స్పందిస్తూ భీమారం లో లెవెల్ కాజ్ వే గుండా ప్రయాణం చేసే వారిని అవసరమైతే ముందుగానే అప్రమత్తం చేయాలని ,భీమారం, కొప్పోలు నుండి రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, వరద ప్రవాహం పెరిగినప్పుడు అవసరమైతే కాజ్ వే పై రాకపోకలు నిలిపివేసి పోలీస్ పికెట్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మూసి ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్ .వెంకటరమణ, డిఇ చంద్రశేఖర్, జేఈ లు కీర్తి,కేతేపల్లి డి ఇ వాణి, ఎంపిడిఓ శ్రీనివాస సాగర్, ఉన్నారు.



# గంజాయి కేసులో ఇద్దరికి 20 ఏండ్ల జైలు శిక్ష

**ఒక్కొక్కరికి 2 లక్షల జరిమానా**

**మొదటి అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు తీర్పు**

**ప్రాసిక్యూషన్ కు సహకరించిన అధికారులను అభినందించిన పోలీస్ కమిషనర్**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



గంజాయి తరలిస్తూ పట్టుబడిన ఇద్దరికి 20 ఏండ్ల చొప్పున కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి రెండు లక్షల జరిమాన విధిస్తూ.. మొదటి అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు గౌరవనీయ న్యాయమూర్తి కె. ఉమాదేవి తీర్పు వెల్లడించారు.ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. జల్సాలకు అలవాటు పడి, అక్రమార్జన కోసం 2021ఏప్రియల్ 28న మోతుగూడెం నుండి కారులో 30 లక్షల విలువ చేసే 200 కేజీల గంజాయి అక్రమంగా రవాణా చేస్తూ ఖమ్మం సమీపంలోని వి. వెంకటపాలెం వద్ద పోలీస్ చెక్పోస్ట్ ఉందని, వేగంతో కారు నడుపుకుంటూ ప్రయాణికులతో కూడిన ఆటోను బలంగా డీ కొట్టడంతో ఆటో, కారు బోల్తా పడ్డాయి. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదంలో మృతి చెందిన ఆటో ప్రయాణికుడిని మార్చురికి, గాయపడిన వారిని ఆసుపత్రి తరలించారు. అనంతరం కారు పరిశీలించగా 200 కేజీల 100 గంజాయి ప్యాకెట్లు లభించాయి. ఇద్దరు నిండుతులను అదుపులో తీసుకోగా మరో నిండుతుడు పారిపోయాడు.

# రైతులతో కలిసి వరి నారు వేసిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

**అక్షర కలం /భద్రాచలం**

దుమ్ముగూడెం మండలంలో తాలిపేరు పూడిక పనులు పరిశీలించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మంగళవారం దుమ్ముగూడెం మండలంలోని వీరభద్రారం,నడికుడి, గ్రామాలలో తాలిపేరు కాలువలో తూటికడలు, గుర్రపు డెక్క మొక్కలు, పూడిక పనులు పరిశీలించి, ఇరిగేషన్ అధికారులు %ఐజు,ాజు, జీజు% లను, పూడిక పనులను సత్వరమే పూర్తి చేసి, రైతులకు నీరు అందించాలని అధికారులను ఆదేశించారు. పూడిక పనులకు బడ్జెట్ సరిపడకపోతే, జిల్లా మంత్రివర్యులతో మాట్లాడి నిధులు తీసుకొస్తానని ఆయన అన్నారు. కాలువ పూడిక పనులు పరిశీలించి వస్తుండగా రైతులు పొలాలలో వరి నాట్లు వేస్తుండగా నాటు వేసే కూలీలతో పాటు ఎమ్మెల్యే గారు కూడా వరి నాటు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



# కనీస వేతనాలు ఇవ్వాలని సీఐటీయూ వినతి పత్రం



**అక్షర కలం/ భద్రాచలం**

. భద్రాచలం ఆగస్టు 12. కనీస వేతనం అమలు చేయాలని భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో శానిటేషన్ సిబ్బందికి ప్రతినెల క్రమం తప్పకుండా జీతాలు ఇవ్వాలని, ప్రభుత్వ జీవో ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని కోరుతూ స్థానిక లేబర్ ఆఫీసులో రికార్డ్ అసిస్టెంట్ జానీ మియా గారికి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ కనీస వేతనాలు అమలు చేయాలని కార్మికుల సమస్యలను వినతి పత్రం ద్వారా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, హాస్పిటల్ శానిటేషన్ సిబ్బంది నాయకురాలు యు రమ, ఎలక్ట్రికల్ యూనియన్ బాధ్యులు అన్నం లక్ష్మీనారాయణ, మమత, సరిత, రమేష్, రవి, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు ఢిల్లీలోని కానిస్టిట్యూషన్ క్లబ్ ఎన్నికలలో ఓటు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కానిస్టిట్యూషన్ క్లబ్ పాలక మండలికి మంగళవారం జరిగిన ఎన్నికలలో పాల్గొని తన ఓటు వేశారు.దేశ రాజధాని న్యూఢిల్లీలో నెలకొన్న ఈ ప్రతిష్ఠాత్మక "కానిస్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియా"లో పార్లమెంట్ సభ్యులతో పాటు మాజీ ఎంపీలు కూడా సభ్యులుగా కొనసాగుతారు.ఈ క్లబ్ పాలక మండలిని ఎన్నుకునేందుకు గాను మంగళవారం నిర్వహించిన పోలింగ్ లో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీలు బడుగుల లింగయ్య యాదవ్,బాల్క సుమన్ తదితరులతో కలిసి పాల్గొని ఓటు హక్కు వినియోగించుకున్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955